తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 17-05-2025
పేజీ :-11



# పిల్లలమర్రిని సందర్శించిన మిస్ వరల్డ్ సుందరిమణులు

- తెలంగాణ పండగల విశిష్టత సంస్కృతిని ప్రతిబింబించేలా సాంప్రదాయ నృత్యాలు. అలరించారు.
- పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు





**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 16:** మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో శుక్రవారం నాడు పిల్లలమర్రిని సందర్శించిన మిస్ వరల్డ్ సుందరిమణులు తెలంగాణ పండుగలు విశిష్టత సంస్కృతిని ప్రతిబింబించేలా సాంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకున్నారు. 7 శతాబ్దాలకు పైగా చరిత్ర ఉన్న పిల్లలమర్రిలో మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు సందడి చేశారు. హైదరాబాదులో నిర్వహిస్తున్న ప్రపంచ సుందరి పోటీల్లో పాల్గొనేందుకు వచ్చిన ఓ బృందం పిల్లలమర్రిని సందర్శించారు. హైదరాబాద్ నుంచి ప్రత్యేక బస్సులో బయలుదేరి సాయంత్రం 5 గంటలకు మహబూబ్

మిగతా 9లో



## శేష వాహన సేవ పై ఊరేగిన స్వామివారు

వర్గల్ మండల కేంద్రంలో 800 సంవత్సరాలకు క్రితం వెలిసిన రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా ఏడవ రోజు స్వామివారు శేష వాహనంపై వర్గల్ పురవీధుల్లో విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారి సన్నిధిలో ఉదయాన్నే వేద పండితుల మంత్రోచ్చారణతో ప్రత్యేక పూజలు జరిగాయి. స్వామివారి ఆలయనికి భక్తులు భారీగా తరలివచ్చి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం ఆలయ నిర్వహకులు తీర్థప్రసాదలతో పాటు అన్నప్రసాదాలను అందజేశారు.

## ఇందిర సౌరగిరి వికాసంతో గిరిజన రైతులకు ఆర్థిక స్వావలంబన

- ఇందిర సౌరగిరి జల వికాస పథకం పైలట్ ప్రాజెక్టు ప్రారంభానికి ముమ్మర ఏర్పాట్లు
- గిరిజన రైతులకు సౌర నీటిపారుదలతో సుస్థిర సాగు
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

10లో





2లో

## సింగూర్ ఎడమ కాల్వ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే

-జరుగుతున్న పనుల్లో పూర్తి అవినీతి రాజ్యమేలుతుంది
-చేతితో కదిపితే పగిలిన లైనింగ్
-వర్షానికి కొట్టుకుపోయే విధంగా నాసిరకం పనులు
-అవినీతికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తిసుకోవాలంటూ అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి డిమాండ్




## నారాయణఖేడ్‌లో జాతీయ డెంగ్యూ దినోత్సవం %-% అవగాహన ర్యాలీ నిర్వహణ

నారాయణఖేడ్, మే 16: జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా నారాయణఖేడ్ పట్టణంలో శుక్రవారం రోజు అవగాహన ర్యాలీ నిర్వహించబడింది. ప్రజల్లో డెంగ్యూ వ్యాధి నివారణపై అవగాహన కల్పించేందుకు ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టబడింది. డెంగ్యూ వ్యాధి దోమల వల్ల సంక్రమించే ప్రమాదకర వ్యాధి అని, దాని నివారణకు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం అవసరమని అధికారులు సూచించారు. ఈ సందర్భంగా ర్యాలీలో పాల్గొన్న వారు పట్టణంలో పలు చోట్ల ప్రజలకు దోమల నివారణపై సమాచారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ %ూఎజ% మెడికల్ ఆఫీసర్ డాక్టర్ తరని, తుర్కపల్లి %ూఎజ% మెడికల్ ఆఫీసర్ డాక్టర్ హరిణి, మునిసిపల్ మేనేజర్ వెంకట శివయ్య, %మీూనూ%లు, హెల్త్ అసిస్టెంట్లు (పురుషులు మరియు మహిళలు), సానిటరీ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఆశా కార్యకర్తలు, మునిసిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డికి ఆహ్వాన పత్రిక అందజేత.

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 16:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠంలో జూన్ 5వ తేదీన నిర్వహించే శ్రీ దత్తాత్రేయ స్వామి,శ్రీ షిరిడి బాబా,విగ్రహ ప్రాణ ప్రతిష్ట కార్యక్రమానికి నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి,మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి కి శ్రీ గురు పీఠం తరపున శ్రీ గురు పీఠం చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శివకుమార్ గౌడ్ శుక్రవారం నాడు ఆహ్వాన పత్రిక అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు.శ్రీ దత్తాత్రేయ స్వామి శ్రీ షిరిడి బాబా స్వామి ఆశీస్సులు ప్రతి ఒక్కరికి ఉండాలని కోరుకుంటున్నట్లు శివకుమార్ గౌడ్ ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ గురు పీఠం ట్రస్ట్ గౌరవ సభ్యులు రమణ గౌడ్,సికింద్లపూర్ మాజీ సర్పంచ్ ఏనుగు సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు,



## సింగూర్ ఎడమ కాల్వ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే



**అందోలు, (ప్రజా జ్యోతి):** సింగూరు ఎడమ కాలువ సీసీ లైనింగ్ పనుల్లో ఇప్పటికే జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలని కాంట్రాక్టర్ మరియు అధికారుల అవినీతి బయట పెట్టాలని వారిపై తగిన చర్యలు తీసుకోవాలంటు సింగూర్ ఎడమ కాల్వ పనులను పరిశీలించిన అందోల్ మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ డిమాండ్ చేసారు. గత తొమ్మిది మాసాలుగా సింగూర్ ఎడమ కాలువ పనులు చేపట్టామంటూ మూడు పంటలకు నీళ్లు ఎగ్గొట్టి రైతులు ఉసురు పోసుకుంటున్నారని ఆరోపించారు. శుక్రవారం సింగూర్ ఎడమ కాల్వ పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే క్రాంతి అక్కడ జరుగుతున్న నాసిరకం పనులను చూసి ఆశ్చర్యపోయారు. జంగిల్ కటింగ్ చేసి, అక్కడక్కడ మట్టి దిబ్బలను లెవెల్ చేసిన కాంట్రాక్టర్ లైనింగ్ ను గట్టిపరిచే బెడ్ ను నాసిరకంగా వేశారని అన్నారు. కాలువ లైనింగ్ లో వేసిన బెడ్ ను చేయితో లేపగా అమాంతంగా లేచి వచ్చి విరిగిపోయిందని వాపోయారు. దీంతో నాసిరకం పనులతో కాల్వ లైనింగ్ నిర్మాణం పూర్తిచేయడానికి కుట్ర చేస్తున్నారనే అనుమానాలు బలపడుతున్నాయని, ఈ పనులను తూ తూమంత్రంగా చేసి 150 కోట్లు మింగే ప్రయత్నం జరుగుతున్నట్లు కనిపిస్తోందని ఆయన ఆరోపించారు. కాలువ సీసీ లైనింగ్ పనుల్లో జరుగుతున్న అవినీతిపై వెంటనే విచారణ చేపట్టి ఎంత మేర పనులు జరిగాయో, ఎన్ని నిధులు మంజూరు జరిగాయో పూర్తి వివరాలు చెప్పాలంటు డిమాండ్ చేశారు. అవినీతికి పాల్పడ్డ అధికారులపై, కాంట్రాక్టర్ పై కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. లేని పక్షంలో అవినీతితో జరుగుతున్న నాసిరకం సింగూరు కాలువ పనులను అడ్డుకోవాల్సి వస్తుందంటూ హెచ్చరించారు. ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షుడు విజయ్ కుమార్, పుల్కల్ మాజీ ఎం పి టి సి శ్రీనివాస్ చారి, మాజీ సర్పంచ్ సిద్దయ్య, మహేష్, మానిక్ రెడ్డి, శివకాంతం తదితరులు ఉన్నారు.



## కక్షిదారులు జాతీయ లోక్ అదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నర్సాపూర్(ప్రజా జ్యోతి)ఈనెల 5 నుండి 16వ తేదీ వరకు నిర్వహిస్తున్న జాతీయ లోక్ అదాలత్‌ను కక్షిదారులు రాజీ పడదగ్గ కేసులను ఎక్కువ సంఖ్యలో రాజీ కుదుర్చుకొని పరిష్కరించుకునేలా లోక్ లోకదాలత్‌ను సద్వినియోగం చేసుకోవాలని, దానికి పోలీస్ అధికారులకు, న్యాయవాదులకు కృషి చేయాలని జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి ఆర్ఎం సుభావల్లి సూచించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు జి.నీలిమ చైర్ పర్సన్ కం జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ మెదక్ జిల్లా గారి సూచనల మేరకు చైర్మన్ హేమలత మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ఆధ్వర్యంలో శుక్రవారం జాతీయ లోక్ అదాలత్ సమీక్ష సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమీక్ష సమావేశానికి ముఖ్యఅతిథిగా మెదక్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి న్యాయమూర్తి ఆర్.ఎం సుభావల్లి హాజరయ్యారు. జూన్ 14న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం మెదక్ జిల్లా కోర్టులలో నర్సాపూర్ జూనియర్ సివిల్ జెడ్ కోర్టులో నిర్వహించినట్లు తెలిపారు. సమావేశంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ రాఘవేందర్, ప్రభుత్వ సహాయ న్యాయవాది సుధాకర్, నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డి, వివిధ మండలాల ఎస్సైలు,కోర్ట్ పోలీస్ కానిస్టేబుల్స్, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది, మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపదలో ఉన్న కుటుంబాన్ని ఆదుకున్న చిగుల్లపల్లి శ్రీనివాస్ గుప్తా

**శివ్వంపేట ప్రజాజ్యోతి మే 16:** మెదక్ జిల్లా శివ్వంపేట మండలం దొంతి గ్రామానికి చెందిన బుద్దుల లక్ష్మి ఆకస్మాత్తుగా మృతి చెందడం జరిగింది,బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి నేనున్నాను అంటూ అదే గ్రామానికి చెందిన గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ప్రముఖ వ్యాపారవేత్త చిగుల్లపల్లి శ్రీనివాస్ గుప్తా మృతురాలి కుటుంబ కి నగదు 2000 రూపాయల ఆర్థిక సాయంతో పాటు 3000 రూపాయల నిత్యవసర వస్తువులను అందజేయడం జరిగింది..చిగుల్లపల్లి శ్రీనివాస్ గుప్తా ఉదార స్వభావానికి బాధ్యత కుటుంబ సభ్యులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు,అదేవిధంగా మాజీ కోఆప్షన్ సభ్యులు లాయక్ 25 కిలో బియ్యం,మాజీ ఎంపీటీ సభ్యులు కోదాస్ లక్ష్మి కుమార్ 25 కిలో బియ్యం బాధిత బాధిత కుటుంబానికి అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో నాయకులు గంగం నరేందర్,శ్రీకాంత్ రెడ్డి,ముత్యాలు,కొత్త శ్రీనివాస్,గుర్రం శ్రీకాంత్ రెడ్డి,మంగలి రమేష్,మహమ్మద్ కైఫ్,ఉప్పర శ్రీనివాస్,ఉప్పరి మల్లేష్,తదితరులు పాల్గొన్నారు



## సీబీఎస్ఈ 10, 12లో ఫీనిక్స్ గ్రీన్స్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ ఉత్తమ ఫలితాలు

**హైదరాబాద్, మే 16 (ప్రజా జ్యోతి) :** సీబీఎస్ఈ టెన్త్, గ్రేడ్ 12 లో ఫీనిక్స్ గ్రీన్స్ గ్రీన్స్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ నూరు శాతం ఫలితాలు సాధించినట్టు ఫీనిక్స్ గ్రీన్స్ కోకాపెట్ ప్రిన్సిపాల్ అంజు శర్మ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సాధన విద్యా నైపుణ్యం, సంపూర్ణ అభివృద్ధి, భవిష్యత్-సిద్ధంగా ఉన్న అభ్యాసకులను పెంపొందించడానికి పాఠశాల యొక్క అచంచలమైన నిబద్ధతకు నిదర్శనం అన్నారు. ఫీనిక్స్ గ్రీన్స్ యొక్క విద్యా విధానం మేధో లోతును వ్యక్తిగత వృద్ధితో మిళితం చేస్తుందన్నారు. గ్రేడ్ 10 నుండి 40 శాతం కంటే ఎక్కువ మంది విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ సాధించగా, గ్రేడ్ 12 స్ట్రీమ్స్ ఆఫ్ సైన్స్, కామర్స్, హ్యుమానిటీస్ యొక్క ప్రతి టాపర్ 90 శాతం కంటే ఎక్కువ స్కోరు సాధించారన్నారు. కోకపేట్ ఫీనిక్స్ గ్రీన్స్ స్కూల్ ఆఫ్ లెర్నింగ్ 2024-25 విద్యా సంవత్సరానికి సీబీఎస్ఈ గ్రేడ్ 10, 12 బోర్డు పరీక్షలలో 100 శాతం ఫలితాలతో అసాధారణమైన విజయాన్ని జరుపుకుంటుందని చెప్పారు.

## మన్సూరాబాద్ పెద్ద చెరువులో మురుగునీరు కలవకుండా అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలి


జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి

**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** గురువారం నాడు కురిసిన వర్షానికి మన్సూరాబాద్ పెద్ద చెరువు పర్యవేక్షణలో భాగంగా మురుగునీరు కలవడం పరిశీలించి ఇట్టి విషయాన్ని జిహెచ్ఎంసి మరియు హెచ్ఎం డబ్ల్యూ ఎస్ మరియు ఎస్ బి అధికారులకు జిహెచ్ఎంసి డిప్యూటీ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ కొప్పుల నర్సింహ్మా రెడ్డి ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఏడు సంవత్సరాల క్రితం చింతలకుంట అండర్ పాస్ రోడ్డులో వర్షపు నీరు నిల్వకుండా ప్రత్యేకంగా ఎస్ ఎన్ ఆర్ అపార్ట్మెంట్ రోడ్డు మార్గం నుండి పెద్ద చెరువులోకి వర్షపు నీటి పైప్ లైన్ వేయడం జరిగిందని అట్టి పైప్ లైన్ కు సివరేజ్ లైన్లు కలపడం జరిగిందని అన్నారు. ఇట్టి విషయం పై జిహెచ్ఎంసి మరియు ఎక్స్ ఎం డబ్ల్యు ఎస్ మరియు ఎస్ బి అధికారులు సమన్వయంతో పూర్తిస్థాయిలో పర్యవేక్షించి అట్టివారి పై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మన్సూరాబాద్ పెద్ద చెరువు కలుషితం కాకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పరిసర ప్రాంత కాలనీల సభ్యులు శేఖర్ రెడ్డి, వేమన్ రెడ్డి, జైపాల్ రెడ్డి బిజెపి నాయకులు మొరిశెట్టి సంతోష్, కవితా రెడ్డి పాల్గొన్నారు.



# కూకట్ పల్లి లో 400 సంవత్సరాల చరిత్ర గల సీతారామచంద్ర స్వామి దేవాలయం

- నూతన కమిటీ సభ్యుల పదవి ప్రమాణ స్వీకారం
- హాజరై శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ నాయకులు



**కూకట్ పల్లి, మే 16 (క్రైమ్ మిర్రర్) :** శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నూతన కమిటీ సభ్యుల పదవి బాధ్యతల స్వీకరణ కార్యక్రమం అంగరంగ వైభవంగ నిర్వహించారు .దేవాదయ శాఖ అధికారులు నూతన సభ్యులకు నియామక పత్రాలను అందచేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా మేడ్చల్ డిసిసి అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి, పట్నం సునీతా మహేందర్ రెడ్డి, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి జగదీశ్వర్ గౌడ్, సీనియర్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, నియోజకవర్గం సీనియర్ నాయకులు, సత్యం శ్రీరంగం, సతీష్ రెడ్డి, కొప్పిశెట్టి దినేష్, సాదు ప్రతాప్ రెడ్డి, దండుగుల యాదగిరి, తూము వేణు, తూము సంతోష్, డివిజన్ అధ్యక్షులు పాల్గొన్నారు. నూతన కమిటీ సభ్యులుగా మాధవరం శ్రీనివాస రావు (టాకిల్) మేకల సుదర్శన్, తీగల కృష్ణారావు, గుత్తికొండ వెంకట్ రావు, చెదురువల్లి శ్రీనివాస్, అంకెనపల్లి రాము, చేరుకుల రాజు యాదవ్, ముసలి బాలరాజ్, అరిగే శ్రీనివాస్, గొండ్లలా రవీందర్ గౌడ్, తూర్పటి కృష్ణవేణి, విద్యాకల్పన, బాషపాక నాగమణి, యంజాల సుజాత నియమితులైనారు. కూకట్పల్లి గ్రామం పెద్దాయన చింతపట్ల హనుమంతరావు హాజరై నూతన సభ్యులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో గొట్టిముక్కల దేశాల్, మేకల రమేష్, గూడెపు నాగరాజు, సంజీవ రావు, గోవింద్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నూతన కమిటీ ప్రమాణస్వీకారం

**కూకట్ పల్లి, మే 16 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో నూతన కమిటీ సభ్యుల ప్రమాణస్వీకార కార్యక్రమం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన అడ్వకేట్ సిహెచ్ అర్చన శ్రీనివాస గౌడ్ ని మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం తెలంగాణ రాష్ట్ర బీసీ నాయకులు, జర్నలిస్టు తెల్ల హరికృష్ణ వారితోపాటు దానబోయిన మాధవి నర్సింగ రావు పటేల్, మమత పటేల్, నోముల శ్రీనివాస్ నేత, లలితా రెడ్డి, వెంకట్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఆనంద్ పటేల్ తదితరులు కలిసి శాలువతో సత్కరించి నూతన కమిటీ సభ్యులను అభినందించి, స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు తీసుకొని అన్నప్రసాద్ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## టాడ్ ఏరోస్పేస్ కంపెనీ చట్ట విరుద్ధంగా వ్యవరస్తుంది

**కంపెనీ పై లేబర్ అధికారులు చర్యలు తీసుకోవాలి**

**పారిశ్రామిక ప్రాంతం లో టాడ్ ఏరోస్పేస్ కార్మికులు బిక్షటన చేస్తూ కార్మికుల నిరసన**

**సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్**

**కూకట్ పల్లి, మే 16 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం లోని ప్రశాంత్ నగర్ లోని టాడ్ ఏరోస్పేస్ కంపెనీ కార్మికులు వారికీ లేబర్ అధికారులు న్యాయం చెయ్యాలని పారిశ్రమ ప్రాంతం లో బిక్షటన చేస్తూ నిరసన చేశారు. ఈ కార్యక్రమం లో సీఐటీయూ మేడ్చల్ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పాల్గొని ఆయన కార్మికుల తరువున మాట్లాడుతూ కార్మికులు టాడ్ ఏరోస్పేస్ కంపెనీ లో దాదాపు గా 12 సం. లుగా పని చేస్తున్న కార్మికులు తమ జీతాలు పెరగాలి, యాజమాన్యం జీతాలు అడిగిన పెంచడం లేదు అని యూనియన్ పెట్టినందుకు కక్ష కట్టి యూనియన్ లో ప్రధాన బాధ్యత లు ఉన్న వ్యక్తులను వేరే రాష్ట్రనికి బధిలి చేస్తాం అని యాజమాన్యం బెదిరింపులకు గురి చేస్తుంది. వారికీ మద్దతుగా ఉన్న 2వ్యక్తులను కూడా ఉద్యోగం లోకి రావొద్దు అంటూ యాజమాన్యం మొండిగా వ్యవరిస్తుంది. టాడ్ ఏరోస్పేస్ కంపెనీ పై లేబర్ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని కార్మికులకు న్యాయం చేయ్యాలని లేబర్ అధికారులను కోరారు. ఈ కార్యక్రమం లో కార్మికులు యూనియన్ ప్రధాన కార్యదర్శి కుమార్, గణేష్, రహీమ్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కార్మికులకు సంఘీభావం తెలిపిన బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి

**కూకట్ పల్లి, మే 16 (ప్రజా జ్యోతి):** కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రశాంత్ నగర్ ఇండస్ట్రీ ఏరియాలో "టిఏడి ఏరో స్పేస్ ఫాస్టనర్స్ ప్రైవేట్ లిమిటెడ్" కంపెనీలో గత కొన్ని సంవత్సరాల నుంచి కార్మికులు పనిచేస్తున్నారు. కార్మికులు కుమార్, భాస్కర్, రహీం, బాబురావు, జ్ఞానేశ్వర్, సత్యనారాయణరెడ్డి, వినేష్, కార్మికులు నూతనంగా (ఐఎన్ టి యు సి) యూనియన్ పెట్టడంతో కంపెనీ యాజమాన్యం కార్మికులను బయటకు పంపడం జరిగింది. కొన్ని రోజుల నుంచి కంపెనీ ముందు కూర్చొని స్ట్రైక్ చేస్తున్నారు. కార్మికులకు ఏ ఆపద వచ్చినా అండగా ఉంటూ అందరితో నిత్యం కార్మికుల కోసం ఎంత దూరమైనా వెళ్లి న్యాయం చేయడమే నా లక్ష్యం అంటూ, బిఆర్ టియు రాష్ట్ర కార్మిక నాయకుడు శ్రమశక్తి అవార్డు గ్రహీత రవి కార్మికులకు అండగా ఉంటా అని కార్మికులకు మనోధైర్యం చెప్పి సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్, సుదర్శన్, జగన్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.



## సీబీఎస్ఈ ఫలితాల్లో యూరోస్కూల్ విద్యార్థుల ప్రతిభ



**హైదరాబాద్, మే 16 (ప్రజా జ్యోతి) :** ఇటీవల విడుదలైన సీబీఎస్ఈ 10వ తరగతి ఫలితాల్లో యూరో స్కూల్ హిటెక్ సిటీ విద్యార్థులు మరోసారి ప్రతిభ చూపి ఉత్తమ ర్యాంక్ లు సాధించినట్లు యూరోస్కూల్ హిటెక్ డైరెక్టర్ విష్ణు వందన శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఫలితాలు విడుదలైన సందర్భంగా ఆమె మాట్లాడుతూ 2024-25 విద్యా సంవత్సరానికి సీబీఎస్ఈ గ్రేడ్ 10 బోర్డు పరీక్షలలో తమ విద్యా సంస్థకు చెందిన పలువురు విద్యార్థులు మెరుగైన ఫలితాలతో రాణించారన్నారు. గ్రేడ్ 10లో సహానా బుర్లా, 98.40 శాతం మార్కులతో మొదటి టాపర్ గా, వినాయక్ ఐకత్ 97.60 శాతం మార్కులతో రెండవ టాపర్ గా, దగ్గుల వెంకట విద్యా రెడ్డి 97.00 శాతం మార్కులతో మూడవ టాపర్ గా నిలిచారన్నారు. విద్యతో పాటు క్రీడలు, ఇతర కార్యకలాపాలు, సహకార ప్రాజెక్టులు కూడా తాము విద్యతో పాటు భాగం చేస్తామన్నారు.

## ప్రతిభ అవార్డులకు ఆర్యవైశ్య విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలి

**అవోప మేడ్చల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల నాగరాజు**



**కూకట్ పల్లి, మే 16 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ జిల్లాకు చెందిన ఆర్యవైశ్య విద్యార్థులు ప్రతిభ అవార్డులకు దరఖాస్తు చేసుకోవాలని ఆర్యవైశ్య అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (అవోపా) జిల్లా అధ్యక్షుడు పెండ్యాల నాగరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024 ..25 వ సంవత్సరంలో ఎస్ఎస్సి లో 90 శాతం మార్కులు సాధించిన విద్యార్థులతో పాటుగా ఇంటర్మీడియట్ లో 90 శాతం మార్కులు సాధించిన విద్యార్థులు ఈనెల 25 లోపు తమ పేర్లను నమోదు చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు. అవోపా మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన విద్యార్థులందరికీ ప్రతిభ అవార్డులు అందజేస్తామని తెలిపారు. ఇతర వివరాలకు ఫోన్ నెంబర్ 9703050009 (సురేష్ ) ను సంప్రదించాలని నాగరాజు తెలియజేసారు.

## సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయి యాదవ్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి

**కుత్బుల్లాపూర్ మే 16(ప్రజా జ్యోతి):** కొంపల్లి మున్సిపాలిటీ సీనియర్ కాంగ్రెస్ నాయకులు సాయి యాదవ్ పుట్టినరోజు సందర్భంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వదం తీసుకోవడం జరిగింది. అనంతరం హన్మంతన్న శాల్వాతో సత్కరించి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షులు ధమ్మని శ్రవణ్ కుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, పెరిక శివ, గణేష్, సంతోష్ ముదిరాజ్, శ్రీశైలం యాదవ్ మరియు తదితరులు పాల్గొన్నారు.



# 30 ఏళ్ళు దాటినవారు బీపీని పరీక్షలు చేయించుకోవాలి

**ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం సందర్భంగా ప్రజలకు కేర్ హాస్పిటల్ సూచనలు**



**హైదరాబాద్, మే 16 (ప్రజా జ్యోతి) :** 30 ఏళ్లకు పైబడి ఉన్న ప్రతి ఒక్కరూ తమ బీపీని పరీక్షించించుకోవాలని మలక్‌పేట్ కేర్ హాస్పిటల్స్ సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ మురళి క్రిష్ణ సూచించారు. మే 17న ప్రపంచ హైపర్‌టెన్షన్ దినోత్సవం సందర్భంగా ఒక ప్రకటన విడుదల చేశారు. ముందస్తు గుర్తింపు ప్రాణాలను రక్షించగలదని, నిపుణుల పర్యవేక్షణతో హైపర్ టెన్షన్‌ను సమర్థవంతంగా నియంత్రించి దీర్ఘకాలం ఆరోగ్యంగా జీవించ వచ్చన్నారు. 'మీ రక్తపోటు తెలుసుకోండి-అదుపులో ఉంచండి' అంటూ కేర్ హాస్పిటల్స్ తరపున ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రపంచ వ్యాప్తంగా 1.28 బిలియన్ల మందికి పైగా రక్తపోటుతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ తాజా గణాంకాలు సూచిస్తున్నాయన్నారు. ఇది నివారించదగిన సమస్య అయినా, హృదయ సంబంధిత వ్యాధులు, బ్రెయిన్ స్ట్రోక్, మూత్రపిండాల వైఫల్యం, అకాల మరణాలకు ప్రధాన కారణంగా మారుతోంద న్నారు. మన దేశంలోనే దాదాపు 22 కోట్ల మందికి పైగా హైపర్‌టెన్షన్‌తో బాధపడుతున్నట్లు చెప్పారు. ప్రతి ముగ్గురు పెద్దవారిలో ఒకరికి ఇది ఉన్నా, కేవలం 12 శాతం మందికే అది పూర్తిగా నియంత్రణలో ఉందన్నారు. దాదాపు 50 శాతం మందికి తమకు ఈ సమస్య ఉన్నదని కూడా తెలియదన్నారు. నివారణకు నిరంతర పరీక్షలు, జీవనశైలిలో మార్పులు అవసరమని చెప్పారు.

# జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ

**శాసనసభ్యులు దేవి రెడ్డి సుధీర్ రెడ్డి**




**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి:** జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా ఎంటమాలజీ అధికారులు నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ శాసనసభ్యులు శ్రీ.దేవిరెడ్డి సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.దానిలో భాగంగా ముందుగా ఎల్.బి.నగర్ చౌరస్తా నుంచి చింతలకుంట వరకు జరిగిన అవగాహన ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం గురించి ప్రజలకు అవగాహన కల్పించడం,ఇది దోమల ద్వారా వ్యాపించే ఒక వైరల్ వ్యాధి అని తెలియజేసారు.డెంగ్యూను నివారించడానికి అవసరమైన చర్యలు తీసుకోవలని ఉదాహరణకు దోమల ఉధృతిని తగ్గించడం అని తెలిపారు.ముఖ్యంగా ఇంట్లో ఉండే పూలా కుండీల్లో,పాత టైర్లు,ఇతర వస్తువుల్లో నీరు నిల్వఉండకుండా చూసుకోవాలి అని తెలిపారు.డెంగ్యూ నివారణలో ప్రజలు,ప్రభుత్వాలు, ఆరోగ్య సంస్థలు అందరూ కలిసి పనిచేయలని తెలిపారు. డెంగ్యూ జ్వరం ఇది ఒక వైరల్ వ్యాధి,దీనిని డెంగ్యూ ఫీవర్ అని కూడా అంటారు.దోమలు ద్వారా వ్యాప్తి చెందుతుంది. దీని లక్షణాలు జ్వరం,తలనొప్పి,కీళ్ళనొప్పులు,కండరాల నొప్పులు, వికారం మరియు వాంతులు,చర్మంపై దద్దుర్లు వస్తాయని తెలిపారు. డెంగ్యూ జ్వరం నిర్ధారణ కోసం రక్త పరీక్షలు చేయాలని తెలిపారు. డెంగ్యూకు నిర్దిష్టమైన చికిత్స లేదు,కానీ లక్షణాలను తగ్గించడానికి మందులు మరియు వైద్య సహాయం లభిస్తుంది అని అన్నారు. డెంగ్యూ జ్వరం తీవ్రమైన రూపంలోకి మారవచ్చు,ఇది ప్రాణాంతకం కావచ్చు.దోమల ఉధృతిని తగ్గించడం, దోమల కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవడం,మందుల వాడకం వంటివి డెంగ్యూను నివారించడానికి సహాయపడతాయి.దోమల కారణంగా ప్రాణ సంకటమైన జ్వరాలు వస్తాయి.వైద్యం కోసం లక్షల రూపాయల్లో ఖర్చవుతుంది.దోమలను నివారించగలిగితే ఇంటిల్లిపాది ఆనందంగా ఉంటారు. అందుకే దోమలను నివారించేందుకు అన్ని వర్గాలు ముందుకురావాలి అని కోరారు.కావున ప్రతి ఒక్కరు తమ,తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవలని కోరారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు డెంగ్యూ,మలేరియా ఇతర లక్షణాలు కూడా జ్వరం,దగ్గు,జలుబు లాగే వస్తాయి.అయితే అప్పుడు ప్రజలు ఏ లక్షణాలతో ఇబ్బందులు పడుతున్నారు అని తెలుసుకోవడం కొంచెం ఇబ్బందిగా అవుతున్నా క్రమంలో దానిని దృష్టిలో పెట్టుకుని ముందుజాగ్రత్త చర్యగా దోమల నివారణకు ఫాగింగ్ మెషిన్లు,స్ప్రే యంత్రాలతో దోమల నివారణ చేయాలని తెలిపారు.కావున ఎల్.బి.నగర్ నియోజకవర్గ పరిధిలోని ప్రజలు కూడా తమ సామాజిక బాధ్యతగా ఇంటి పరిసరాల్లో దోమలు నిల్వ లేకుండా చూసుకోవాలి అని కోరారు.అలాగే ఇంట్లో దోమ తెరలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు.ఈ విధంగా ప్రతి ఒక్కరు ఆచరిస్తే దోమలపై యుద్ధం సాధించినట్లు అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి,రుద్ర యాదగిరినేత,సింగిరెడ్డి వేణు,సీనియర్ ఎంటమాలజిస్ట్ మాధవ రెడ్డి,అసిస్టెంట్ ఎంటమాలజిస్టు రాంబాబు,మణి,రవీంద్రనాథ్ రెడ్డి మరియు హయత్ నగర్,ఎల్బీనగర్,సరూర్ నగర్ సర్కిల్ల సూపర్వైజర్ ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రాణహాని ఉంది రక్షణ కల్పించండి



**హైదరాబాద్, మే 16 (ప్రజా జ్యోతి) :** కొందరు అధికారులు, కార్పొరేటర్ నుంచి తనకు ప్రాణ హాని ఉంది రక్షణ కల్పించాలని బాధితుడు రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండలం మియాపూర్ ఎంఎ నగర్ వాసి, సామాజిక కార్యకర్త బోయిని విజయ్ కుమార్ శుక్రవారం రాష్ట్ర డీజీపీ తోపాటు ప్రజావాణిలో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా లోని సర్వే నెం: 100,101లోని ప్రభుత్వ భూమిలో పేద ప్రజలు ఇండ్లు నిర్మించుకునే క్రమంలో ప్రజల నుండి ఇంటి నిర్మాణానికి కొందరు వ్యక్తులు రూ.1లక్ష నుండి రూ.3 లక్షలు పాయలు వసులు చేయడం జరిగిందన్నారు. దీంతో పాటుగా ప్రభుత్వ భూమిలో కొంత భాగాన్ని వారు ఆక్రమించారని ఆరోపించారు. ఈ వసూళ్ళ స్థానిక కార్పొరేటర్, ఎమ్మార్వో, హెచ్ఎండిఏ ఎస్ఐ కనుసన్నల్లోని జరిగాయని ఆరోపించారు. అక్రమ వసూళ్లపై సమగ్ర విచారణ చేపట్టాలని ఈనెల 10వ తేదీన హైడ్రా రాణిగంజ్ ఆఫీస్ నందు పిర్యాదు చేయడం జరిగిందన్నారు. దీంతో వారు తనపై కక్ష పెంచుకున్నారని తెలిపారు. వారినుండి ప్రాణహని ఉన్నట్లు తెలిపారు. వారు తమ అనుచరులతో దాడి చేయడానికి పథకాలు వేసుకుంటున్నట్లుగా విశ్వసనీయ సమాచారం అందిందని ఫిర్యాదులో తెలిపారు. అక్రమాలపై హైడ్రాకు పిర్యాదు చేసినందుకు కక్షగట్టి వ్యక్తిగతంగా తనపైన కేసులు నమోదు చేయాలని, తప్పుడు స్టేట్మెంట్ తయారు చేసి, అక్రమ కేసులు పెట్టి మానసికంగా ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారని అన్నారు. తనకూ, తన కుటుంబానికి ఎలాంటి హాని జరిగినా వారే కారణం అన్నారు. కావున తనకు ప్రత్యేక రక్షణ కల్పించాలని పోలీసులను కోరారు.

# రైతులు భూసార పరీక్షలు చేయించాలి

- జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయ శాస్త్రవేత్తలు
- చేవెళ్లలో కొనసాగుతున్న రైతు ముంగిట శాస్త్రవేత్తల కార్యక్రమం

**చేవెళ్ల మే 16(ప్రజా జ్యోతి):** రైతులు భూసార పరీక్షలు చేయించాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు సూచించారు. శుక్రవారం చేవెళ్ల మండల పరిధిలోని రావులపల్లి కుర్దు,ఈర్లపల్లి గ్రామలలో రైతు ముంగిట శాస్త్రవేత్తలు అనే కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం డీన్ ఆఫ్ పీజీ స్టడీస్ డాక్టర్ కే బి ఈశ్వరి, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వి రమ్య, డాక్టర్ వి కవిత కిరణ్, సీనియర్ శాస్త్రవేత్త ప్రమీల, సిహెచ్ స్నేహలత పాల్గొని వారు మాట్లాడుతూ... పంట సాగులో అవలంబించాల్సిన విధానాలపై రైతులకు అవగాహన కల్పించారు. వరి సాగులో ఆధునిక మేలకువల గురించి నూతన వంగడాల గురించి తెలిపారు. యూరియా వాడకం తగ్గించడం పంట మార్పిడి వల్ల నేలతల్లి ఆరోగ్యాన్ని కాపాడవచ్చు అన్నారు. యూరియా తగ్గించడం రసాయనాలను అవసరాన్ని బట్టి వాడటంతో పాటు పుట్టగొడుగుల పెంపకం గురించి వివరించారు. ఎరువుల వాడకం, చీడ పీడల



నివారణ విత్తన అభివృద్ధి నీటి యాజమాన్య పద్ధతులు సమీకృత కేంద్రీయ ప్రకృతి వ్యవసాయం సాంకేతిక పరిజ్ఞాన విజ్ఞానం వ్యవసాయ పథకాల గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చేవెళ్ల మండల వ్యవసాయ అధికారి శంకర్ లాల్ ఆయిల్ ఫామ్ సాగు గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు బాల కోటేశ్వర్, ప్రతిభ, లింగం గ్రామ పంచాయతీ కార్యదర్శులు కే రాజేష్ ఎం అపూర్వ ఎస్ కౌసల్య కే గిరిబాబు రైతులు పాల్గొన్నారు.

# పేదల పెన్నిధి... ముఖ్యమంత్రి సహాయనిధి: బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

**కుత్బుల్లాపూర్ మే 16(ప్రజా జ్యోతి):** చింతల్ లోని ఎమ్మెల్యే కార్యాలయంలో టిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ చొరవతో ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి మంజూరు అయిన సుమారు 27 లక్షల రూపాయల విలువగల 78 చెక్కులను పలు డివిజన్లకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యం ప్రజా సంక్షేమం, నియోజకవర్గ అభివృద్దే ధ్యేయంగా మా నాయకులు, బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని, ఆపదలో ఉన్న ఎంతోమంది నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధిని మంజూరు చేయించి నిరుపేదల ఆత్మబంధువుగా నిలిచారని అన్నారు. అనారోగ్య సమస్యతో సతమవుతున్న వారికి ఆర్థిక ఇబ్బందుల్లో అన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయనిధి పేదల పెన్నిధి అని అన్నారు.ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జగన్, మంత్రి సత్యనారాయణ, రషీదా మహమ్మద్ రఫీ, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, రుద్ర అశోక్, ఎర్వ శంకరయ్య, పోలే శ్రీకాంత్, సూరారం డివిజన్ ప్రధాన కార్యదర్శి సిద్దిక్, సీనియర్



నాయకులు అడ్వకేట్ కమలాకర్ ,ఇబ్రహీం ఖాన్, నవాబ్ భాయ్, కుంట సిద్దిరాములు, గుబ్బల లక్ష్మీనారాయణ, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, కాలే నాగేష్, ఎల్లా గౌడ్, జ్ఞానేశ్వర్ ముదిరాజ్, సమ్మయ్య యాదవ్, నదీమ్ రాయ్, ఇస్మాయిల్, యేసు, సుధాకర్, అఖిల్, బస్వరాజ్, ప్రభాకర్ గుప్తా, విజయ్ హరీష్, గణేష్, బాల మల్లేష్, బొంబాయి శ్రీను, చిన్న, మహిళా నాయకురాలు పద్మా, సుధా, లబ్ధిదారుల కుటుంబసభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సుస్థిర ప్రపంచం కోసం ఔత్సాహికత మరియు ఆవిష్కరణ అంతర్జాతీయ సదస్సు

అరిస్టాటిల్విజయవంతంగా లిసుస్థిర ప్రపంచం కోసం ఔత్సాహికత మరియు ఆవిష్కరణ అంతర్జాతీయ సదస్సులిను నిర్వహించింది. ఈ సదస్సులో ప్రపంచం నలుమూలల నుండి అకాడెమీయన్లు, పరిశోధకులు, పరిశ్రమ నేతలు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. ఔత్సాహికత, ఆవిష్కరణ మరియు సుస్థిర అభివృద్ధి కలయికపై దృష్టి పెట్టిన ఈ సమావేశం, ఆలోచన నాయకుల మధ్య సంభాషణలకు, సహకారానికి వేదికగా నిలిచింది. లిమే 16వ తేదీ ఉదయం నిర్వహించిన ఆరంభ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లిలిడా. ఎల్. శ్రీనివాస్ రెడ్డిలి ఘనంగా స్వాగతం పలికారు. తన ప్రసంగంలో, ఈ సదస్సుకు వచ్చిన లి296 పూర్తి పేపర్ సమర్పణలులి గల విశ్వవ్యాప్తిని ప్రస్తావించారు. కళాశాలలో చేపట్టిన సుస్థిరత మరియు ఆవిష్కరణ కార్యక్రమాల వివరాలను అందజేశారు. భవిష్యత్‌కి సిద్ధంగా ఉండే విద్యా వాతావరణాన్ని నిర్మించడంలో కళాశాల కట్టుబాటును ఆయన హైలైట్ చేశారు. ఒస్మానియా విశ్వవిద్యాలయం డీన్ సీనియర్ ప్రొఫెసర్ శ్రీ రాములు గారు, లిలిగెస్ట్ ఆఫ్ హానర్లిగా హాజరయ్యారు. అంతర్జాతీయ స్థాయిలో సుస్థిర ఆవిష్కరణపై సదస్సును నిర్వహించిన కళాశాల ప్రయత్నాలను ప్రశంసించారు. ఒస్మానియా విశ్వవిద్యాలయానికి అనుబంధంగా ఉన్న కళాశాలల్లో ఇలాంటి ప్రాముఖ్యత కలిగిన సదస్సును నిర్వహించిన అరుదైన సంస్థగా అరిస్టాటిల్ %ూ+% కళాశాల నిలుస్తుందని పేర్కొన్నారు. లితెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యామండలి ఛైర్పర్సన్ ప్రొఫెసర్ బాలకిష్ట రెడ్డి గారు, లిలిచీఫ్ గెస్ట్గా పాల్గొన్నారు. ఇటీవల జరిగిన ఉన్నత విద్యా సంస్కరణల గురించి ఆయన వివరంగా తెలియజేశారు. భారత యువతలో ఔత్సాహిక ఆలోచనా ధోరణిని పెంపొందించాల్సిన అవసరాన్ని వివరించారు. %Applied Social Responsibility (ASR%) ను మేనేజ్‌మెంట్ విద్యలో భాగంగా చేర్చాలని సూచించారు, తద్వారా సమాజంపై సానుకూల ప్రభావాన్ని కలిగించవచ్చని అభిప్రాయపడ్డారు. లిస్రైలైన్ యూనివర్సిటీ, %ఖాూజు% నుండి శ్రీ మహేశ్ అగ్నిహోత్రి గారు, లికీ నోట్ స్పీచర్లిగా కీలక ప్రసంగం అందించారు. పర్యావరణ సమస్యలు మరియు డికార్బనైజేషన్ అవసరాన్ని విశ్లేషిస్తూ, పర్యావరణ అనుకూల పరిశ్రమల వైపు యువత నాయకత్వాన్ని తీసుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో లిసదస్సు సావెనీర్‌ను ముఖ్య అతిథి చేతుల మీదుగా ఆవిష్కరించారు, ఇది శాస్త్రీయ రచనలు, చర్చల సమాహారంగా నిలిచింది. లిలిఅధికంగా నమోదైన అభ్యర్థుల సంఖ్యలి, సుస్థిర ఔత్సాహికతపై పెరుగుతున్న ఆసక్తిని స్పష్టంగా ప్రతిబింబించింది.ఐఈ సదస్సును విజయవంతంగా నిర్వహించడం ద్వారా, అరిస్టాటిల్ %ూ+% కళాశాలకి ఇది ఒక మైలురాయి. ఇది గ్లోబల్ అకాడెమిక్ సహకారం మరియు ఆవిష్కరణ ఆధారిత విద్యను ప్రోత్సహించే దిశగా కళాశాల నడుస్తున్న నాయకత్వాన్ని నిరూపిస్తుంది.

# యూఎస్ పని చేయాలనుకునే వారి కోసం వీసా సాయం



**హైదరాబాద్, మే 16 (ప్రజా జ్యోతి) :** యూఎస్ లో కెరీర్ ప్రారంభించాలనుకునే కళలు, వినోదం, క్రీడా పరిశ్రమలోని వ్యక్తుల కోసం ఓ, పీ వీసాలు, సృజనాత్మక నిపుణులు, వ్యవస్థాపకుల కోసం ఎల్-1, ఎల్-2 వీసాలు దరఖాస్తు చేసుకునేవారికి తమవంతు సహాయ సహకారాలు అంది స్తున్నట్లు గెహిస్ ఇమ్మిగ్రేషన్, ఇంటర్నేషనల్ లీగల్ సర్వీసెస్ సంస్థల ప్రతినిధులు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ సృజనాత్మక పరిశ్రమ, అంతులేని అవకాశాలను యుఎస్ అందిస్తుందని, కానీ సరైన వీసాను పొందడం అతి ముఖ్యమైనదని పేర్కొన్నారు.

# సీబీఎస్ఈ టెన్త్ ఫలితాల్లో లీడ్ విద్యార్థుల ప్రతిభ



**హైదరాబాద్, మే 16 (ప్రజా జ్యోతి) :** పది సీబీఎస్ఈ ఫలితాల్లో ఈ ఏడాది 125 మంది లీడ్ విద్యార్థులు 90 శాతం కంటే ఎక్కువ స్కోరు సాధించినట్లు లీడ్ గ్రూప్ సీఈఓ, కో-ఫౌండర్ సుమీత్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ఇది జాతీయ సగటు కంటే 1.5 రెట్లు ఎక్కువ అన్నారు. 32 మంది విద్యార్థులు 95 శాతం కంటే ఎక్కువ స్కోరు సాధించినట్లు చెప్పారు. తద్వారా జాతీయ సగటు కంటే 2 రెట్లు ఎక్కువ ప్రతిభ కనబర్చారని తెలిపారు. 23 మంది విద్యార్థులు కనీసం ఒక సబ్జెక్టులో 100 శాతం స్కోరు సాధించారని పేర్కొన్నారు. లీడ్ భాగస్వామి అయిన సెయింట్ ఆంథోనీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్స్, సెయింట్ పీటర్స్ హై స్కూల్ యొక్క చైర్మన్ ఆంథోనీ రెడ్డి మాట్లాడుతూ దేవర్దేశ్ వైభవి, పూజారి అమర్‌నాథ్, భూషణం సాత్విక్ లు వరుసగా 96, 95, 96 శాతం కంటే ఎక్కువ స్కోర్లు సాధించారని తెలిపారు.

# జంపన వివాహ వార్షికోత్సవం సందర్భంగా జెపి యువసేన క్రీడా సామాగ్రి పంపిణి ..

**సికింద్రాబాద్ /కంటోన్మెంట్ . మే .16 ( ప్రజా జ్యోతి :** కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షులు జంపన ప్రతాప్ విద్యావతిల వివాహ వార్షికోత్సవం శుక్రవారం ఘనంగా జరిగింది, వివాహ వార్షికోత్సవం సందర్భంగా న్యూ బోయినపల్లి బాపూజీనగర్ లోని శ్రీ దేవి నల్లపోచమ్మ ఆలయంలో జంపన ప్రతాప్. విద్యావతి దంపతులు పూజలు చేసారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు అజిత్ కళ్యాణ్. ప్రేమ్ ముదిరాజ్ తదితరులు ఇరువురిని శాలువాతో సత్కరించి తీర్థప్రసాదాలు అందజేశారు ఈ సందర్భంగా జెపి యువసేన సభ్యులు వరప్రసాద్. పవన్ ల ఆధ్వర్యంలో బోయినపల్లి లోని పలు బస్తీల్లో చిన్నారులకు క్రికెట్ కిట్స్. షటిల్ బ్యాట్స్ ఇతర క్రీడా పరికరాల పంపిణి చేసారు ఈ నేపద్యం లో జయలక్ష్మి గార్డెన్ నిర్వాహకులు సామల రాఘవ రెడ్డి. కంటోన్మెంట్ స్పోర్ట్స్ అసోసియేషన్ సభ్యులు. బండి శ్రీనివాస్ , వెంకటేష్ గౌడ్ , రెజ్లింగ్ కోచ్ సాయిబాబా యాదవ్. వీఆర్ హాస్పిటల్ ఎండి నందకిషోర్ స్థానిక నాయకులు అరుణ్ యాదవ్. కుమార్. అమీర్. మధు సుధాకర్. తదితరులు శుభకాంక్షలు తెలిపారు.






## ఇంటి పరిసర ప్రాంతాలలో ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలి- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, మే 16 (ప్రజా జ్యోతి):** ఇంటి పరిసర ప్రాంతాలలో ప్రతి ఒక్కరు శుభ్రంగా ఉంచుకోవాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా గురువారం రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్దేవుపల్లి డివిజన్ లోని శివాజీ చౌక్ వరకు నిర్వహించిన అవగాహన ర్యాలీలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ డెంగ్యూ జ్వరం దోమల ద్వారా వ్యాపించే వైరస్ వ్యాధి అని దీని నివారణకు ప్రజలు అవగాహన పెంపొందించడం ముఖ్యమైన విషయం అన్నారు. ఇంటి పరిసర లో నీరు నిలువ లేకుండా చూసుకోవడం పూలకుండీలు, పాత టైర్లు, మొదలైన వాటిలో నీరు నిలువ లేకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఫాగింగ్ మిషన్లు స్ప్రే యంత్రాల సహాయంతో దోమల నివారణ చేపట్టామన్నారు. డెంగ్యూ లక్షణాలు జ్వరం, తలనొప్పి, కీళ్లనొప్పులు, వాంతులు, దద్దుర్లు వాటివిగా ఉంటాయని సూచించారు. డెంగీకు నిర్ణీతమైన చికిత్స లేదు కానీ లక్షణాలను తగ్గించేందుకు వైద్య సహాయం అవసరమని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులపై ప్రజలు ప్రవక్తగా ఉండాలని సూచించారు. ఇంటింటా దోమల నివారణకు దోమతెరలు కావాలని ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

## మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

**- సిఐటీయూ జిల్లా నాయకులు నీరటీ మల్లేష్**




**రాజేంద్రనగర్, మే 16 (ప్రజా జ్యోతి):** మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని సిఐటీయూ రంగారెడ్డి జిల్లా నాయకులు నీరటీ మల్లేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీ ఆఫీస్ ముందు మున్సిపల్ కార్మికులు 20న జరిగే దేశవ్యాప్త సమ్మె జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లు విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా నాయకులు నీరటి మల్లేష్ హాజరై మాట్లాడుతూ మున్సిపల్ కార్మికుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అదే రకంగా మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలని కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుడు మరణించిన వారికి ఇన్సూరెన్స్ గా పది లక్షల రూపాయలు చెల్లించాలని అన్నారు. ఈ విధంగా మున్సిపల్ కార్మికులకు సమస్యలను తీర్చుకోవడానికి 44 రకాల చట్టాలు ఇప్పుడు ఉన్నవి కానీ వాటిని అమలు చేయకపోగా కార్మికులపై కక్ష సాధింపుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ఈ విధంగా 44 చట్టాలను 4 కోడ్ లుగా మార్చింది ఈ నాలుగు కోడ్ లను రద్దు చేయాలని దేశవ్యాప్తంగా 20 తారీకున అన్ని కార్మిక సంఘాలు పాల్గొని సమ్మె జరగబోతుంది 44 కార్మిక చట్టాలు కార్మికులకు అనుకూలంగా ఉండాలి లేదంటే కార్మికులు కేంద్ర ప్రభుత్వంపై ఈ నాలుగు కోడ్ లను రద్దు చేసే వరకు పోరాటం ఉధృతం చేస్తారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకుడు సామెల్, మున్సిపాలిటీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు ప్రవీణ్, సత్తయ్య, యాదమ్మ, రాణి, సునీత తదితరులు పాల్గొన్నారు.

# విక్రమరావు మరణం జర్నలిస్టుల ఉద్యమానికి తీరని లోటు



**కుత్బుల్లాపూర్ మే 16(ప్రజా జ్యోతి):** జాతీయ జర్నలిస్టు ఉద్యమ నాయకుడు,సీనియర్ పాత్రికేయుడు దివంగత కోటంరాజు విక్రమరావు అకాల మరణం జర్నలిస్టుల ఉద్యమానికి తీరని లోటని పలువురు వక్తలు పేర్కొన్నారు. సామాజిక స్పృహ, ప్రజాస్వామ్య నైతిక విలువలతో యాభై ఏండ్లు జర్నలిస్టుగా పని చేసి దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల సాధనకై అనేక పోరాటాలు చేసిన విక్రమ్ రావు జీవితం పాత్రికేయులకు ఆదర్శమని అన్నారు. విక్రమ్ రావు ఆశయాలను ముందుకు తీసుకువెళ్లేందుకు పాత్రికేయులు కృషి చేయాలని కోరారు. ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే), తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజే ఎఫ్) ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్ చిక్కడపల్లి లోని త్యాగరాయగాన సభలో దివంగత కె.విక్రమ్ రావు సంతాపసభ జరిగింది. ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సంతాపసభలో ప్రెస్ అకాడమీ మాజీ చైర్మన్,తెలంగాణ బీసీ కమిషన్ సభ్యులు తిరుమలగిరి సురేందర్, ఐఎఫ్ డబ్ల్యూజే కార్యదర్శి పులిపలుపుల ఆనందం, సీనియర్ పాత్రికేయుడు గౌరీశంకర్, ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పిల్లి రాంచందర్, బండి విజయ్ కుమార్, గుడిగె రఘు, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ తదితరులు పాల్గొని విక్రమ్ రావు చిత్ర పటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ..జర్నలిస్టుల ఉద్యమానికి అంకితమై గత 60 సంవత్సరాలుగా పాత్రికేయ సమాజానికి సేవలందించిన మహోన్నతమైన వ్యక్తి విక్రమ్ రావు అని కొనియాడారు. తెలుగువాడైన విక్రమ్ రావు జాతీయ అంతర్జాతీయ స్థాయి పాత్రికేయుడుగానే కాకుండా ఆ స్థాయి యూనియన్ లీడర్ గా ఎదిగిన గొప్ప నాయకుడని అన్నారు. జర్నలిస్టుల ఉద్యమాన్ని నిరంతర ప్రక్రియగా కొనసాగించారని వారు పేర్కొన్నారు. 1950లో ఢిల్లీలో ఏర్పడిన ఐఎఫ్ డబ్ల్యూజే వ్యవస్థాపకుల్లో విక్రమ్ రావు కీలకపాత్ర పోషించారని, దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాలలో యూనియన్ విస్తరించి జర్నలిస్టుల సమస్యలపై అనేక ఉద్యమాలు నడిపించారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య మాట్లాడుతూ..జర్నలిజం వృత్తికే వన్నె తెచ్చిన విక్రమ రావు.. ఈ తరం జర్నలిస్టులకు మార్గదర్శకులని అన్నారు. విక్రమ రావు మరణించే వరకు ఆయన కలం,గళం ఆగలేదని, సమాజం కోసం కలం, జర్నలిస్టుల హక్కుల కోసం గళం కొనసాగించారని అన్నారు. ఐఎఫ్ డబ్ల్యూజే నుంచి అనేక జర్నలిస్టు సంఘాలు పుట్టుకొచ్చినా, ఈ సంఘాన్ని చీల్చాలనే కుట్రలు ఎందరు చేసినా విక్రమ్ రావు నేతృత్వంలో చెక్కుచెదరకుండా దేశవ్యాప్తంగా బలపడిందని అన్నారు. జర్నలిస్టుల హక్కుల పై నలభై ఏళ్లు పోరాటాలు చేసి అనేక విజయాలు సాధించిన ఘనత విక్రమరావుదే అని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ నాయకులు, జర్నలిస్టు సంఘాల నాయకులు కె.పాండురంగారావు, పద్మనాభరావు, యర్రమిల్లి రామారావు, దామెర జగదీశ్వర్, బొల్లం శ్రీనివాస్, తూము వెంకటరామకృష్ణ, జె.ఉదయ్ భాస్కర్ రెడ్డి,అశోక్ గౌడ్, పర్వతాలు,గడ్డమీది అశోక్ తదితరులు పాల్గొని విక్రమ రావుకు నివాళులర్పించారు.

# రెవెన్యూ సేవల్లో పారదర్శకత, వేగాన్ని పెంచేందుకు చర్యలు





**జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు**

**సంగారెడ్డి , మే 16 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూభారతి పైలట్ ప్రాజెక్ట్ అమలులో పారదర్శకత, సమర్థత, వేగం తీసుకొచ్చేందుకు విశేష చర్యలు చేపట్టామని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు తెలిపారు. శుక్రవారం కొండాపూర్ మండల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి, దరఖాస్తుల ప్రక్రియ ,విధానాలను సమీక్షించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు మాట్లాడుతూ, భూభారతి గ్రామ సభలలో రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తుల ప్రక్రియను త్వరితంగా పూర్తిచేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దరఖాస్తులు భూభారతి చట్టం తహసీల్దార్ లాగిన్ ద్వారా ఆన్లైన్‌లో అప్లోడ్ చేయాలని, దానికి అనుగుణంగా భూసంబంధిత సమస్యల పరిష్కారానికి వేగవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రైతులకు భూమి సంబంధిత సర్టిఫికెట్లు, రికార్డులు పొందడంలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడమే మా ప్రథమ లక్ష్యం అని అన్నారు. ప్రభుత్వ విధానాలను సమర్థవంతంగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి రెవెన్యూ అధికారిపై ఉందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు భూభారతి రెవెన్యూ టీం లీడర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. గ్రామాల స్థాయిలో రెవెన్యూ సేవల అమలుపై అధికారుల నుంచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. భూభారతి ప్రక్రియలో ఎదురవుతున్న సవాళ్లను గుర్తించి, వాటి పరిష్కారానికి తగిన సూచనలు ఇచ్చారు. భూభారతి గ్రామ సభల్లో రైతుల నుండి దరఖాస్తులు ఉచితంగా స్వీకరించాలని కలెక్టర్ ఆదేశించారు. దరఖాస్తులపై అభ్యంతరాలుంటే, వాటికి సంబంధించి నోటీసులు జారీ చేయడం, ఏడు రోజులలోపే పూర్తిస్థాయిలో క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ జరిపి ఏడు రోజులలోపారదర్శకంగా సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు క్షేత్రస్థాయిలో అధికారులు ముందుగానే పరిశీలన జరపాలని స్పష్టంగా సూచించారు. భూభారతి చట్టం అమలులో ఏదైనా అలసత్వం ఉండకూడదని, పటిష్టంగా అమలుచేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రభుత్వ భూములపై ఆక్రమణలు, దుర్వినియోగాలను గుర్తించేందుకు మండల సర్వే టీమ్‌లు యాక్టివ్‌గా పనిచేయాలని కలెక్టర్ సూచించారు. మండలంలో ఉన్న ప్రభుత్వ భూముల జాబితాను సిద్ధం చేయాలనీ అన్నారు . భూభారతి పథకం ద్వారా భూసంబంధిత సమస్యలపై శాశ్వత పరిష్కార మార్గాల ను రాష్ట్రప్రభుత్వం అందుబాటులోకి తీసుకువచ్చిందని, ప్రజలు దీనిని సద్వినియోగం చేసుకోవాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్‌డిఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్, డిప్యూటీ తహసీల్దార్లు మల్లేశం, ఆదర్శకుమార్, బాలాజీ ఇతర రెవెన్యూ అధికారులు, సర్వేయర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.



# పహల్గామ్ నిందితులను కఠినంగా శిక్షించాలి

**ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు**



**రాజేంద్రనగర్, మే 16 (ప్రజా జ్యోతి):** పహల్గామ్ నిందితులను కఠినంగా శిక్షించాలని ఏఐటీయూసీ రంగారెడ్డి జిల్లా ప్రధాన కార్యదర్శి పానుగంటి పర్వతాలు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గతంలో కేంద్ర కార్మిక సంఘాల నిర్ణయం ప్రకారం యధావిధిగా మే 20న అన్ని కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర, ప్రజా, రైతు సంఘాల కార్యకర్తలు, నాయకులు, అన్ని రాష్ట్ర, జిల్లా అనుబంధ సంఘాలవారు మే 20న జరుగు సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మిక లోకాన్ని కోరారు. జమ్ము కాశ్మీర్ పహల్గామ్‌లో ఉగ్రవాదులు, భారత సైనికుల డ్రెస్‌లు వేసుకొని మతం పేరిట మారణహోమం చేసేందుకు 26 మంది అమాయక పర్యాటకులను నిర్ధాక్షిణ్యంగా కాల్చి చంపి పైశాచిక ఆనందాన్ని పొందడం, భార్యల ముందే భర్తలను చంపిన ఉగ్రమూకలను తుదముట్టించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు కోట్లాది కార్మికుల కొరకు 29 చట్టాలను రద్దుచేసి 4 కోడులు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాయటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తు, ఇప్పటికే 27 సార్లు దేశవ్యాపితంగ సమ్మెలు చేసి 28వ సారి సార్వత్రిక సమ్మెకు సిద్ధమవుతున్న కార్మిక వర్గంపై, ఉగ్రవాదుల దాడులు, ఆకస్మిక చర్యల వలన దేశవ్యాపితంగా జరుగు సమ్మెను మే 20 నుండి జూలై 9 వరకు పొడిగిస్తూ కేంద్ర ప్రభుత్వంపై మే 20 నుండి మరింత సమర్ధవంతంగా 4 లేబర్ కోడుల రద్దుకై దేశవ్యాపితంగా నిరంతర కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన తెలిపారు కేంద్ర ప్రభుత్వం తన కార్మిక, ప్రజా, రైతు వ్యతిరేక విధానాలను కొనసాగిస్తూ కేంద్ర కార్మిక సంఘాలు, స్వతంత్ర ఫెడరేషన్లతో సంప్రదింపుల సమావేశాలు జరుపకుండ, కార్పొరేటు పెట్టుబడిదారుల మేలు కొరకు, 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, 4 లేబర్ కోడుల అమలుకు యుద్ధం ఒక బూచిగ చూపెట్టి కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలను అంతర్గతంగా అమలు చేయచూస్తున్న కేంద్రానికి తగిన బుద్ది చెప్పేందుకు జూలై 9 నాడు జరుగుతున్న మరో దేశవ్యాపిత సమ్మె విజయవంతానికి కార్మికులు ఐక్యంగా కదిలి రావాలని, కేంద్ర ప్రభుత్వం పెట్టుబడిదారి విధానానికి అండగా ఉంటు కార్మిక వర్గాన్ని నిర్లక్ష్యం చేయడం కేంద్ర కార్మిక సంఘాలతో చర్చలు జరిపి, ఇండియన్ లేబర్ మహాసభలను జరిపి కార్మికుల సమస్యల పరిష్కారానికి మార్గం చూపేవరకు నిరసనలు, సమ్మెలతో మరింత పట్టుదలతో కార్మికులు పోరాటాలలో పాల్గొని విజయవంతం చేయాలని పర్వతాలు కోరారు.

## బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడుని పరామర్శించిన ఎమ్మెల్యే పద్మారావు గౌడ్



**సికింద్రాబాద్/కంటోన్మెంట్ మే 16:(ప్రజా జ్యోతి):** టీఆర్ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నాయకుడు గరికపోగుల చంద్రశేఖర్ అకస్మాత్తుగా అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే ఆయన్ను సికింద్రాబాద్‌లోని రైల్వే హాస్పిటల్‌కి తరలించారు. వైద్యులు తక్షణ చికిత్స అందించారు ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సికింద్రాబాద్ ఎమ్మెల్యే, మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ హాస్పిటల్‌కి వెళ్లి చంద్రశేఖర్‌ను పరామర్శించారు. ఆయన త్వరగా కోలుకోవాలని దేవుడిని ప్రార్థిస్తున్నానని తెలిపారు. అలాగే కుటుంబ సభ్యులకు ఆయన ధైర్యం చెప్పారు.

# ధాన్యం కొనుగోళ్లు, కేంద్రాల నిర్వహణ, రవాణాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు



**సంగారెడ్డి , మే 16 , ప్రజా జ్యోతి న్యూస్ ప్రతినిధి :** ధాన్యం కొనుగోళ్లు, కొనుగోలు కేంద్రాల నిర్వహణ, ధాన్యం రవాణాలో ఎలాంటి నిర్లక్ష్యం చోటు చేసుకుంటే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు హెచ్చరించారు. శుక్రవారం కలెక్టర్ కొండాపూర్ మండలం తొగర్ పల్లి గ్రామంలో పి.ఎ.సి.ఎస్ ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం, జొన్నల కొనుగోలు కేంద్రాలను సందర్శించి, నిర్వహణపై తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సంగారెడ్డి జిల్లాలో అకాల వర్షాల దృష్ట్యా రైతులకు ఎలాంటి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు సంబంధిత అధికారులను ఆదేశించారు. వర్షాల వల్ల ధాన్యం తడిసిపోకుండా, నాణ్యత కోల్పోకుండా నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని, ధాన్యం కొనుగోలు కేంద్రాలలో తారుపాళాలు (టార్పాలిన్లు), గన్ని సంచులు సిద్ధంగా ఉంచాలని సూచించారు. వ్యవసాయ ప్రాథమిక సహకార సంఘాలు, ఐకెపి, శాఖల ఆధ్వర్యంలో నడుస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాలన్నీ ప్రభుత్వ నిబంధనల ప్రకారం నిర్దిష్ట మద్దతు ధరలకు కొనుగోలు చేయాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, గన్ని సంచులు,టార్పాలిన్లు వంటి అవసరమైన సామగ్రిని ముందుగానే అందుబాటులో ఉంచాలని సూచించారు.కేంద్రాలలో నిల్వ చేసిన ధాన్యాన్ని తక్షణమే రవాణా చేయాలని, రవాణాలో ఎలాంటి ఆటంకాలు లేకుండా ట్రాక్టర్లు, లారీల వినియోగానికి ముందస్తు ఏర్పాట్లు చేయాలని సూచించారు. తేమ శాతం కొంచెం ఎక్కువగా వున్నా ధాన్యాన్ని తీసుకోవాలని రైస్ మిల్లర్లకు ,డీలర్లకు సూచించారు. ధాన్యం కొనుగోలు అనంతరం రైతుల ఖాతాలలో నేరుగా డబ్బులు జమయ్యేలా ఆన్‌లైన్‌లో ఖాతా వివరాలు సమర్థవంతంగా నమోదు చేయాలని, వర్షాభావ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని తడిసిపోకుండా ధాన్యాన్ని తక్షణమే తరలించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రవాణా ప్రక్రియలో ఆటంకాలు ఏర్పడకుండా ముందస్తుగా రవాణా ఏర్పాట్లు పూర్తిచేయాలని సూచించారు. అదే కేంద్రంలో నిర్వహిస్తున్న జొన్నల కొనుగోలు కేంద్రాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం జొన్నలకు ఏం.ఎస్.పి ద్వారా గిట్టుబాటు ధర రూ.3371 అందిస్తోందని, ఇది మార్కెట్లో రైతులకు వస్తున్న ధరతో పోలిస్తే రూ.1400 అధికమని తెలిపారు. ప్రతి ఎకరాకు 14 క్వింటాళ్ల మేరకు జొన్నలు కొనుగోలు చేస్తున్నందుకు రైతులు హర్షం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శివ ప్రసాద్, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, తహసీల్దార్ అశోక్, పి.ఎ.సి.ఎస్ సిబ్బంది, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# హ్యాట్రిక్ ఎమ్మెల్యే యాదయ్య జన్మదిన వేడుకలు

- శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కుటుంబ సభ్యులతో కలిసి ప్రత్యేక పూజలు
- అభిమాన నాయకుడి పుట్టినరోజు సందర్భంగా రక్తదాన శిబిరం పండ్ల పంపిణీ




**చేవెళ్ల మే 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల హ్యాట్రిక్ ఎమ్మెల్యే కాలే యాదయ్య పుట్టినరోజు వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్య కుటుంబ సభ్యులతో కలిసి చేవెళ్లలోని శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చేవెళ్లలోని మహనీయుల విగ్రహాలకు పూలమాలలు వేశారు. తన పుట్టినరోజు సందర్భంగా యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో కెజిఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. రక్తదాన శిబిరంలో 211 మంది రక్తదానం చేశారు. కెసిఆర్ గార్డెన్ లో ఏర్పాటుచేసిన పుట్టినరోజు సందర్భంగా ఎమ్మెల్యే యాదయ్యకు గజమాలతో స్వాగతం పలికారు. చేవెళ్ల నియోజకవర్గంలోని ఐదు మండలాల నుంచి అభిమానులు కార్యకర్తలు నాయకులు, ప్రజా ప్రతినిధులు కెజిఆర్ గార్డెన్ కు చేరుకొని తమ అభిమాన నాయకుడిని కలిసి శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం వచ్చిన నాయకులకు కార్యకర్తలకు అభిమానులకు ఎమ్మెల్యే విందు ఏర్పాటు చేశారు. ఎమ్మెల్యే పుట్టినరోజు సందర్భంగా తమ అభిమాన నాయకుడికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో భారీగా ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ఎమ్మెల్యే ధన్యవాదాలు తెలిపారు. మీ ప్రేమ ఆప్యాయతలు ఇలాగే నాపై ఉండాలని వారు ఆకాంక్షించారు.

**ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ చీఫ్ విప్ ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి**

చేవెళ్ల ఎమ్మెల్యే యాదయ్య పుట్టినరోజు వేడుకలను నాయకులు కార్యకర్తలు అభిమానులు కెజిఆర్ గార్డెన్ లో ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే యాదయ్య పుట్టినరోజు వేడుకలకు తెలంగాణ ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పాల్గొని యాదయ్యను శాలువాతో సన్మానించి కేక్ కట్ చేయించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. యాదయ్య నిండు నూరేళ్లు ఆరోగ్యంగా ఉండాలని ప్రజలకు మరింత సేవా చేయాలని వారు ఆకాంక్షించారు. అలాగే పరిగి ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాజీ రంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్పర్సన్ అనిత హరినాథ్ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రజాపతినిధులు నాయకులు అధికారులు అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## చేవెళ్లలో బడిబాట కార్యక్రమం

**బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి**

**చేవెళ్ల మే 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి బడీడు పిల్లలను ప్రభుత్వ బడులు చేర్పించాలని ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లభిస్తుందన్నారు. కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులను చేర్పించి తల్లిదండ్రులు అప్పుల పాలు కావద్దన్నారు. ప్రభుత్వ బడులలో ప్రభుత్వం అనేక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. పిల్లలను ప్రభుత్వ బడుల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

**రాయికోడ్ మే 16 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని యూసుఫ్ పూర్ గ్రామ శివారులో గల ప్రధాన రోడ్డు పై శుక్రవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసుల కథనం ప్రకారం.. రేగోడు మండలం జగిర్యాల గ్రామానికి చెందిన సుంకే వీరమ్మ,కొడుకు బసవరాజు మునిపల్లి మండల పిల్లోడి గ్రామంలో వివాహానికి వెళ్లి తిరిగి వస్తుండగా మార్గ మధ్యలో బైకు ఆపి నీరు త్రగుతుండగా వెనుక నుంచి హేర్టిగా కారు బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో మహిళ మృతి చెందగా, కొడుకు తీవ్ర గాయాలతో జహీరాబాద్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స అందిస్తున్నారని స్థానిక ఎస్ఐ నారాయణ తెలిపారు. మృతిరాలు అన్న వీరిశెట్టి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడు మృతి


**చేవెళ్ల మే 16(ప్రజా జ్యోతి):** ఉరి వేసుకుని యువకుడు మృతి చెందిన ఘటన చేవెళ్ల పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం... నారాయణపేట జిల్లా దామరగిద్ద మండలం కంసాన్పల్లి గ్రామానికి చెందిన కుమ్మరి బాలమ్మ, రాజు దంపతుల కుమారుడు కుమ్మరి రవి (22) బతుకు దెరువు కోసం హైదరాబాద్ నగరానికి సమీపంలో



నార్సింగ్‌లో స్నేహితులతో కలిసి నివాసం ఉంటున్నాడు. అక్కడ ఆటో నడుపుతూ జీవనం కొనసా గించేవాడు. శుక్రవారం తెల్లవారుజామున చేవెళ్ల మండలం ముడిమ్యాల కంచేలో తెల్లవారుజామున ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. బాటసారులు స్థానికుల చూసి స్థానిక పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు ఘటన స్థలానికి చేరుకున్నారు. మృతదేహం పక్కన ఉన్న ఆధారాలతో అతని కుటుంబ సభ్యులకు సమాచారం అందించగా చెట్టుకు ఉరివేసుకొని వేలాడుతూన రాజును చేసి కుటుంబ సభ్యులు బోరున విలపించారు. తమ కుమారుడు ప్రేమ వ్యవహారంతో మనస్థాపం చెంది ఆత్మహత్య చేసుకున్నారని కుటుంబ సభ్యులు తెలిపారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామన్నారు.

## జర్నలిస్ట్ అధ్యక్షులు శ్రీ రామ్ ను ఘనంగా సన్మానించిన బేరి రామచంద్ర యాదవ్

**శేరిలింగంపల్లి,మే 16 (ప్రజాజ్యోతి):** ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ ని ఘనంగా సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్.జర్నలిస్టుల సంక్షేమానికి నిరంతరం పాటుపడుతున్న ఆంధ్రప్రదేశ్ తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ అధ్యక్షులు వీర్ల శ్రీరామ్ యాదవ్ కి ఘనంగా సన్మానించిన బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్ ఈ సందర్భంగా బేరి రామచంద్ర యాదవ్ మాట్లాడుతూ వీర్ల శ్రీరామ్ యాదవ్ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య మధ్యన వారధిగా ఉంటూ బడుగు బలహీన వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టి తీసుకెళ్లి వాటిని పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నందుకు ఆయనను తెలంగాణ రాష్ట్ర బిసి ఐక్యవేదిక తరపున సన్మానం చేయడం జరుగుతుంది అని అన్నారు ఈ సందర్భంగా భేరి రామచందర్ యాదవ్ మాట్లాడుతూ... సమాజంలో జర్నలిస్ట్ సోదరులు ఎలక్ట్రానిక్ మీడియా సోదరులు సామాన్య ప్రజల ఎన్నో రకాల ఇబ్బందులు ఆర్థిక, విద్యాపరంగా, వైద్య పరంగా, సామాజికంగా,రాజకీయంగా వెనుకబాటుతనాన్ని పార ద్రోలి సమాజాభివృద్ధికి పాటుపడుతున్నారని గుర్తు చేశారు. ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలపై దృష్టి సారించి వారికి సంక్షేమ పథకాలు అందించేలా చూడాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని చెప్పారు. జర్నలిస్టులకు అందాల్సిన సంక్షేమ ఫలాలు ఇవ్వకపోతే తగిన గుణపాఠం తప్పదని ప్రభుత్వాలు చరోచూపి వారికి అన్ని రకాల



సహాయ సహకారాలు అందించాలని డిమాండ్ చేశారు. సమాజంలో ఫోర్త్ ఎస్టేట్ గా జర్నలిస్టులు నిలుస్తారని కొనియాడారు. జర్నలిస్టులు సమాజాభివృద్ధికి పాటు పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేతాజీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ కాలనీ అధ్యక్షులు రాయుడు, భీమ్రావు నాయక్, నాయి బ్రాహ్మణ సంఘం కృష్ణ, రజక సంఘం రమేష్, శాలివాహన కిషోర్, బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ సోదరులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యేదైనా పోలీసు వ్యవస్థ అండగా నిలుస్తోంది

**యాచారం, మే 16 (ప్రజాజ్యోతి):** కుటుంబ వ్యవస్థలో పిల్లలను విలువలతో కూడిన పెంపకం వల్లే సమాజంలో నేరాలు ఘోరాల నియంత్రణ సాధ్యమవుతుందని హైదరాబాద్ గ్రీన్ ఫార్మసిటీ పోలీస్ స్టేషన్ సిఐ లిక్కీ కృష్ణంరాజు అన్నారు. శుక్రవారం మేడిపల్లిలో దొంగతనాలు, సైబర్ నేరాలు, డ్రగ్స్ నియంత్రణ, ఆన్లైన్ మోసాలు, ఆన్లైన్ గేమ్స్, పిల్లలపై, మహిళలపై జరిగే ఆకృత్యాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పిల్లలను సన్మార్గంలో ఉంచే క్రమంలో ఇంట్లో ఉన్న పెద్దలు ఓ విజ్ఞాన గని లాంటివారని విజ్ఞాన భాండాగారమని గ్రంథాలయం వంటి వారన్నారు. తల్లిదండ్రులు పిల్లల్ని పట్టించుకోకపోవడం వల్లే పిల్లలు చేసిన తప్పిదాల వల్ల నేడు సమాజం తప్పుదోవన పడుతుందన్నారు. నేడు సమాజంలో జరుగుతున్న నేరాలకు ఘోరాలకు ప్రధాన కారణం పిల్లల్ని పట్టించుకోని కుటుంబ వ్యవస్థ కారణమన్నారు. పిల్లల పట్ల ఉత్తమ లక్ష్యాలు కలిగిన కుటుంబాల్లో నుంచి గొప్ప గొప్ప వ్యక్తుల్ని సమాజానికి అందిస్తుందన్నారు. ఇందుకు మహోన్నతమైన వ్యక్తి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని గుర్తు చేశారు. ఫ్రెండ్లీ పోలీస్, కమ్యూనిటీ పోలీస్, ఎవిడెన్స్ బేస్డ్ పోలీస్ ప్రజలందరి రక్షణ కోసం పనిచేస్తుందన్నారు. ఆన్లైన్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆన్లైన్ మోసాల నివారణకు 1930 కాల్ చేయాలన్నారు. ఆన్లైన్ ద్వారా డబ్బులు



పోగొట్టుకుంటే కాల్ చేయడం వల్ల డబ్బులు హోల్డ్ లో ఉంచగలుగుతారని అన్నారు. మహిళలపై, పిల్లలపై అకృత్యం జరిగితే ఫోక్సో చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటుందని అన్నారు. ప్రమాదవశాత్తు మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని క్రమం తప్పకుండా సీటు బెల్టు, హెల్మెట్లు ధరించాలన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపొద్దని సూచించారు. ప్రధానంగా డ్రగ్స్ మహమ్మారి యువతను పట్టిపీడిస్తుందని డ్రగ్స్ నివారణలో అందరూ భాగస్వాములు కావడం వల్లే డ్రగ్స్ నియంత్రణ సాధ్యమవుతుందన్నారు. డ్రగ్స్ విషయమై తెలిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. మనం అనే భావన మనలో సమిష్టిగా ఉన్నప్పుడే సమాజం మెరుగైన అభివృద్ధిని సాధిస్తుందన్నారు. సమస్యేదైనా పోలీసు వ్యవస్థ అండగా నిలుస్తోందన్నారు. కార్యక్రమంలో పలువురు గ్రామస్తులతో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## తిరంగా యాత్రను జయప్రదం చేద్దాం

**చేవెళ్ల మే 16(ప్రజా జ్యోతి):** మనం సైతం దేశం కోసం అను నినాదంతో పార్టీలకతీతంగా దేశ ఐక్యతను చాటుతూ బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే తిరంగా యాత్రను జయప్రదం చేయాలని బిజెపి చేవెళ్ల మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన పత్రిక ప్రకటనను విడుదల చేశారు. ఆపరేషన్ సింధూర్ విజయ నేపథ్యంలో పాకిస్తాన్ ఉగ్రవాదాన్ని ఊచకోత కోసిన భారత సైన్యానికి దేశమంత ఏకమై అభినందనలు ప్రశంసలు తెలుపుతుందని ఈ సందర్భాన్ని పురస్కరించుకొని త్రివిధ దళాలు అందించిన సేవలకు కృతజ్ఞతగా మన ఐక్యత చాటడానికి పార్టీలకతీతంగా ప్రతి ఒక్కరు 17వ తేదీన సాయంత్రం ఐదు గంటలకు హైదరాబాదులోని ట్యాంక్ బాండ్ వద్ద ఘనంగా తిరంగా యాత్రలో దేశం కోసం సైనికుల పోరాట పటిమను కీర్తిస్తూ ప్రతి ఒక్కరు జాతీయ జెండాను పట్టుకొని దేశంపై ప్రేమను చాటుతూ యాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



## ఘట్కేసర్ మైసమ్మ ఆలయంలో చోరీ

**ఘట్కేసర్, మే 16 (ప్రజా జ్యోతి) :** మేడ్చల్ జిల్లా ఘట్కేసర్ మున్సిపాలిటీలో మైసమ్మ తల్లి ఆలయంలో గురువారం రాత్రి చోరీ జరిగింది. గుర్తుతెలియని వ్యక్తులు గుడి తాళాలు పగులగొట్టి ఆలయంలో చొరబడి చోరీకి పాల్పడ్డారు, ఆరు హుండీలలో ఉన్న సుమారు రూ.40 వేల నగదు ఎత్తుకెళ్లారని ఈఓ భాగ్యలక్ష్మి తెలిపారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## పిల్లల మర్రి చెట్టు ఎంతో చరిత్ర కలిగిన మహా వృక్షం.

**ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 16:** పిల్లల మర్రి చెట్టు ఎంతో చరిత్ర కలిగిన మహా వృక్షం అని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ప్రపంచ విశ్వ సుందరి పోటీదారులు శుక్రవారం నాడు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని 7 వందల సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన పిల్లల మర్రి మహా వృక్షాన్ని సందర్శించారు. అంతకుముందు మిస్ వరల్డ్ పోటీదారులకు జిల్లా యంత్రాంగం ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా గౌరవ మహబూబ్ నగర్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నో శతాబ్దాలుగా ఇబ్బందులు ఎదుర్కొని, వాటినన్నిటిని అధిగమించి 7 వందల సంవత్సరాలు ఈ మహా వృక్షం తన మనుగడ సాగించింది ఇంకా 7 వందల సంవత్సరాలు అయినా ఈ మర్రి మహా వృక్షం ఇలాగే ఉంటుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలు ఎన్నో దశాబ్దాలుగా పోరాటం చేసి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని ఆయన చెప్పారు. తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిని, సంప్రదాయాలను ప్రపంచ వ్యాప్తం చేయుటకు ఇది మంచి అవకాశం అని ఆయన స్పష్టం చేశారు. కాకతీయ వైభవం, వెయ్యి స్థంభాల గుడి, రామప్ప దేవాలయం మాదిరిగా ఈ పిల్లల మర్రి మహా వృక్షం చాలా చారిత్రాత్మకమైనదని, ఆయన చెప్పారు. ఈ ప్రాంతాన్ని మీరు సందర్శించడం మేము గౌరవంగా భావిస్తున్నామని, మా తెలంగాణ రాష్ట్ర సాంస్కృతిక సాంప్రదాయాలు ఎంతో గొప్పవని, వాటిని మీరు గుర్తు పెట్టుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో పిల్లల మర్రిని మరింతగా అభివృద్ధి చేస్తున్నామని ఆయన తెలిపారు.



# చికెన్ వ్యర్థాల టెండర్ లో గోల్ మాల్..?



**వనపర్తి ప్రతినిధి, మే 16(ప్రజా జ్యోతి):** స్థానిక మున్సిపాలిటీకి ఆశించినంతగా... ఆదాయ వనరులను సమకూర్చడంలో అధికారులు విఫలమయ్యారు అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. అధికారులు, టెండర్ దారులు మధ్య పరోక్షంగా చేతులు తడిచాయని బాహాటంగా ఆరోపణలు గుప్పిస్తున్నాయి. చికెన్, చేపలు, మటన్ వ్యర్థాల టెండర్ కు వనపర్తి మున్సిపాలిటీ తో పాటుగా ఇతర మున్సిపాలిటీలలో భారీగా డిమాండ్ ఉంది. చికెన్ వ్యర్థాల టెండర్ ప్రక్రియ వనపర్తి మున్సిపల్ లో నీరుగారుతుంది.అధికారులు సమన్వయం లేకపోవడంతో.. ఆదాయానికి గండి పడుతుందా..? లేక వాస్తవానికి చికెన్ వ్యర్థాలకు డిమాండ్ తగ్గిందా అనడంలో పలు అనుమానాలకు తావునిస్తోంది.

**గత ఏడాదితో పోలిస్తే...చికెన్ వ్యర్థాల టెండర్ తగ్గింది**

గత ఏడాది చికెన్ చేపల వ్యర్థాల తరలింపు కోసం నిర్వహించిన బహిరంగ వేలంలో కేవలం ఎనిమిది నెల కాలపరిమితికి ఒక టెండర్దారుడు రూ. 29 లక్షలకు టెండర్ దక్కించుకున్నాడు. ప్రస్తుతం ఈ ఏడాది 2025-26 సంవత్సరానికి సంబంధించిన బహిరంగ వేలానికి ఎనిమిది మంది టెండర్దారులు పోటీపడ్డారు. వారిలో అత్యధికంగా తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఎరుకలి వెంకటయ్య అనే టెండర్దారుడు రూ. 15.50 లక్షలకు అత్యధికంగా బహిరంగబలం పాట పాడి చికెన్ వ్యర్థాల తరలింపును చేజిక్కించుకున్నాడు. కానీ ఇది గతంతో పోలిస్తే దాదాపు సగానికి తగ్గింది. ప్రస్తుతం నిర్వహించిన చికెన్ చేపల వ్యర్థాల తరలింపు బహిరంగ వేలం 12 నెలలకు నిర్వహించారు. అది కూడా ఇంత తక్కువగా వేలం దక్కడం వెనుక టెండర్ దారులు ఒక రింగు గా ఏర్పడ్డారేమో అనే అనుమానాలు బలంగా వినిపిస్తున్నాయి.

**జిల్లాకలెక్టర్ ఆదేశాల మేరకు తదుపరి చర్యలు చేపడతాం...ఏ.వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమిషనర్, వనపర్తి.**

2025-26 సంవత్సరానికి సంబంధించిన చికెన్ చేపల వ్యర్థాల తరలింపు టెండర్ ప్రక్రియ విషయాన్ని కలెక్టర్ కు నివేదిస్తాం. కలెక్టర్ ఆదేశాల అనుసారంగా టెండర్ అప్పగిస్తాం. లేదంటే రద్దుచేసి తదుపరి చర్యలను చేపడతాం.

# 72వ ప్రపంచ అందాల పోటీలకు వ్యతిరేకంగా



**గద్వాల (ప్రజా జ్యోతి) మే 16:** మహిళా సంఘాల ఇళ్ల పై శుక్రవారం తెల్లవారు జామున 5 గంటలనుండే పోలీసులు వెళ్లి అరెస్ట్ లు చేయడం మొదలు పెట్టారు.చైతన్య మహిళా సంఘం రాష్ట్ర కో.కన్వీనర్ శ్రీదేవి తనకి ఆరోగ్యం బాగోలేదని ఎంత చెప్పినా వినకుండా పోలీస్ స్టేషన్ కి తీసుకు వెళ్లారు.చైతన్య మహిళా సంఘం జిల్లా అధ్యక్షురాలు రాజేశ్వరి,ఐద్వా కార్యదర్శి పద్మ,అనురాధ లను కూడా అరెస్ట్ లు చేసి రూరల్ పోలీస్ స్టేషన్ కి తరలించడం జరిగింది.ఈ రోజు అందాల పోటీలలో పాల్గొనే మహిళ లు మహబూబ్ నగర్ లో ఉండే పిల్లల మర్రి నీ సందర్శిస్తారు.కాబట్టి మహిళా సంఘాల నుండి నిరసన తెలియజేస్తారు అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఇలాంటి అరెస్ట్ లకు పాలుపడుతున్నది.ఇది ప్రజాస్వామిక దేశం.ఇక్కడ నిరస న తెలియ జేసే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది.హక్కులను కాల రాసే పనిని రేవంత్ రెడ్డి ప్రభుత్వం పని గట్టుకొని చేస్తుంది.ఇది చాలా అన్యాయం. రాష్ట్రంలో అత్యాచారాలు,బాల్యవివాహాలు,బాలికల విద్య కోసం పట్టించుకో నటువంటి ప్రభుత్వాలు అందాల పోటీలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టడం ప్రజల ధనాన్ని దుర్వినియోగం చేయడమే,దీనిని వ్యతిరేకిస్తున్నటువంటి మహిళా సంఘాలను అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. నేడు పిల్లల మఱ్ఱి సందర్శిస్తున్న అందాల పోటీలలో పాల్గొంటున్న యువతుల బందోబస్తు కొరకు 13 వందల మంది పోలీసులను మూడు అంచల భద్రతతో నియమించడం అవసరమా? 200 మంది మహిళా కానిస్టేబుల్ లకు బ్లూ కలర్ డ్రెస్ కోడ్ కొనుగోలు చేసి వారికీ ఇచ్చి బందోబస్తుకు ఉంచడం హేయమైన చర్య.వీటన్నిటి కొరకు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడమే.విదేశాల పెట్టుబడుల కొరకు మన దేశ మహిళలతో కాళ్లు కడిగించడం తెలంగాణా మహిళల ఆత్మగౌరవాన్ని కించపరచడమే. మహిళల శరీరాలతో వ్యాపారం చేస్తూ వస్తువులు అమ్ముకోవడానికి మన దేశాన్ని మార్కెట్గా చేస్తున్న బిజెపి కాంగ్రెస్ విధానాలకు వ్యతిరేకంగా పోరాడుదాం.నేడు అరెస్టు చేసిన వాళ్లని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేద్దాం. జయమ్మ,జిల్లా అధ్యక్షురాలు రేవతి,జిల్లా కార్యదర్శి,వెంకటమ్మ జిల్లా సభ్యురాలు, గోపాల్,రాష్ట్ర కార్యదర్శి, తెలంగాణ రైతాంగ సమితి,సుభాన్,సి ఎల్ సి, ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు, నాగన్న, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు, తెలంగాణ ప్రజా ఫ్రంట్. వాల్మీకి,ఉమ్మడి జిల్లా అధ్యక్షులు,బహుజన రాష్ట్ర సమితి. హరి బాబు,డీటీఫ్, ర్.మోహన్,దళిత ఐక్యవేదిక,మహాదేవ్ జిల్లా ఉపాధ్యక్షుడు, సి ఎల్ సి, బి.జ్యోతి,రాష్ట్ర కన్వీనర్ సిఎంఎస్.తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలమర్రిని సందర్శించిన మిస్ వరల్డ్ సుందరిమణులు

నగర్ కు చేరుకున్నారు. తెలంగాణ పండుగల విశిష్టత సంస్కృతిని ప్రతిబింబించేలా సాంప్రదాయ నృత్యాల మధ్య సుందరీమణుల బృందానికి స్వాగతం పలికారు. మొదట శ్రీ రాజరాజేశ్వరి సమేత రామలింగేశ్వర స్వామిని దర్శించుకున్నారు. అనంతరం మ్యూజియాన్ని సందర్శించారు. కాసేపు ఉత్సాహంగా బతుకమ్మ ఆడారు. గిరిజన యువతుల బంజారా నృత్యం చేయగా, మిస్ వరల్డ్ కంటెస్టెంట్లు వారితో జత కలిశారు. తర్వాత పిల్లలమర్రి మహావృక్షాన్ని వీక్షించారు. చెట్టు యొక్క చరిత్ర, మహావృక్షం పునరుజ్జీవనం గురించి అటవీ శాఖ అధికారి వారికి వివరించారు. నారాయణపేట, గద్వాల చేనేత వస్త్రాలు, హస్తకళలు, కళాకృతులు స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం మర్రి చెట్టు వద్ద గ్రూప్ ఫోటో దిగారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్ రెడ్డి, బండ్లకృష్ణ మోహన్ రెడ్డి, కసిరెడ్డి నారాయణరెడ్డి, మధుసూదన్ రెడ్డి, వాకిటి శ్రీహరి.పర్ణిక రెడ్డి, వీర్లపల్లి శంకర్. జిల్లా యంత్ర?



# నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు

**నర్వ మే - 16 ప్రజా జ్యోతి:** నిబంధనలను ఉల్లంఘించి మద్యం తాగి వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తప్పవని ఎస్సై కుర్మయ్య హెచ్చరించారు. శుక్రవారం నర్వ మండల పరిధిలోని కల్వాల గ్రామంలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఎలాంటి పత్రాలు లేని,నెంబర్ ప్లేట్ లేని,సగంనెంబర్ ప్లేట్ ఉన్న వాహనాలను నడపరాదన్నారు. అలాంటి వారిపై క్రిమినల్ కేసులు తప్పన్నారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించి వాహనాలు నడపాలని,మైనర్లకు వాహనాలు నడపటానికి అవకాశం ఇవ్వకూడదన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపిన,మైనర్లు వాహనం నడిపిన ప్రమాదాలు జరగడంతో పాటు ఇతరుల ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుంది. కాబట్టి నిబంధన ఉల్లంఘించి మైనర్లు వాహనాలు నడిపిన, మద్యం సేవించి వాహనాలు నడిపిన క్రిమినల్ కేసులతో పాటు చట్టపరమైన చర్యలు తప్పవన్నారు.

# మిస్ వరల్డ్ 2025 బ్యూటీ కాంటెస్టెంట్ల పిల్లలమర్రి మహావృక్షం సందర్శించిన అందాల భామలు



**మహబూబ్ నగర్ బ్యూరో( ప్రజా జ్యోతి) మే 16:** ప్రపంచ ప్రఖ్యాత మిస్ వరల్డ్ 2025 (72వ ఎడిషన్) కాంపిటీషన్ లో పాల్గొంటున్న 22 మంది సుందరీమణులు మహబూబ్‌నగర్ జిల్లాలోని ప్రముఖ పర్యాటక ప్రాంతమైన పిల్లలమర్రి మహావృక్షాన్ని శుక్రవారం నాడు సందర్శించారు. అందాల భామలకు జిల్లా పోలీసు శాఖ వారి కోసం ప్రత్యేక బందోబస్తు ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ డి. జానకి.స్వయంగా కార్యక్రమ స్థలాన్ని పరిశీలించి, భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించారు. స్థానిక పోలీసు అధికారులతో సమన్వయం చేసుకొని, సుందరీమణుల రాకపోకలకు ఎలాంటి ఆటంకాలు లేకుండా చూసే విధంగా చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా సిబ్బంది విస్తృత మోహరింపు, సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షణ వంటి ఏర్పాట్లు ఘనంగా చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ: "పిల్లలమర్రి మహావృక్షం వలె ప్రాచీన ప్రకృతి వైభవాన్ని ప్రపంచానికి పరిచయం చేయడం గర్వకారణం. విదేశాల నుండి వచ్చిన ప్రతినిధులు మన సంస్కృతిని, పర్యావరణాన్ని నేరుగా అనుభవించగలిగే అరుదైన అవకాశంగా నిలుస్తుంది అన్నారు. భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన పోలీస్ శాఖ, ప్రజల సహకారంతో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించగలగడం ఆనందంగా ఉంది" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉన్నతాధికారులు, పర్యాటక శాఖ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పిల్లలమర్రి ప్రాంతానికి అంతర్జాతీయ గుర్తింపు లభించడంపై స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.



# ఇందిర సౌరగిరి వికాసంతో గిరిజన రైతులకు ఆర్థిక స్వావలంబన

**నాగర్ కర్నూల్ మే 16 (ప్రజా జ్యోతి ప్రతినిధి) :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా భావించి చేపట్టుతున్న సౌర గిరి జలా వికాసం పథకం తో గిరిజన రైతులకు ఆర్థిక స్వలంబన లభిస్తుందని జిల్లా కలెక్టర్ పదవ సంతోష్ పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం పరిధిలోని అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామం లో ఇందిర సౌరగిరి జల వికాసం పథకానికి పైలట్ ప్రాజెక్టు ప్రారంభ పనులు వేగవంతం చేయాలని శుక్రవారం అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అటవీ హక్కుల చట్టం ఆర్‌ఓఎఫ్ఆర్ కింద భూమి హక్కులు కలిగి ఉన్న గిరిజన రైతుల ఆర్థిక మరియు జీవన ప్రమాణాలను మెరుగుపరచడానికి ఇందిర సౌరగిరి జల వికాస పథకాన్ని తెలంగాణ రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్టుగా నాగర్ కర్నూల్ జిల్లాలోని అచ్చంపేట నియోజకవర్గం, అమ్రాబాద్ మండలం, మాచారం గ్రామంలో ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి మే 18 న ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నారని, నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ వివరించారు. ఇందిర సౌరగిరి జల వికాస పథకం ద్వారా రాష్ట్రంలోని 2.10 లక్షల మంది గిరిజన రైతుల భూములకు విద్యుత్, సాగునీటి సౌకర్యాలను కల్పించనున్నట్లు తెలిపారు. మాచారం గ్రామంలో పైలట్ ప్రాజెక్టు ద్వారా ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టాలు కలిగి ఉన్న 27 మంది గిరిజన రైతుల 50 ఎకరాలకు సౌరశక్తితో కూడిన నీటిపారుదల అందించడానికి 16 బోర్లను వేసి స్ప్రింక్లర్ల ద్వారా నీటినందించేందుకు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం గిరిజన రైతుల ఆర్థిక మరియు జీవన ప్రమాణాలను పెంపొందించే ప్రయత్నాలలో భాగంగా ఆర్ ఓ ఎఫ్ ఆర్ చట్టం ద్వారా అందించిన గిరిజనుల భూముల్లో పళ్ళతోటల పెంపకం, అంతర్గత పంటలు, ద్వారా వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిర



సౌరగిరి జల వికాస పథకం ద్వారా గిరిజనులు తమ భూములను సాగు చేసుకోవడానికి ఎంతో ఉపయోగపడుతుందని గిరిజనులో గణనీయమైన ఆర్థికంగా అభివృద్ధి చెందుతారన్నారు. ఇందిర సౌరగిరి జల వికాస పథకంలో సౌరశక్తితో నడిచే నీటిపారుదల సౌకర్యం మాత్రమే కాకుండా, బిందు సేద్యం ద్వారా ఉద్యానవన పంటలకు మద్దతుతో నిమ్మ మొక్కలు, బత్తాయి మొక్కలు, మామిడి మొక్కలు, అవకాడ మొక్కలు, కొబ్బరి మొక్కలు, వెదురు మొక్కలను నాటి శాశ్వత దిగుబడి ప్రారంభమయ్యే వరకు ఇతర పంటల ద్వారా మధ్యంతర ఆదాయ మద్దతు కూడా అందించేందుకు ఈ పథకం ద్వారా చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ప్రత్యామ్నాయ పంటలైన అవకాడో, వెదురు, దానిమ్మ డ్రాగన్ ఫ్రూట్ అంజీర్ వంటి పంటలు గిరిజనులు సాగు చేసేందుకు కార్యచరణ రూపొందించుకొని ఉద్యాన శాఖ అధికారులు గిరిజన రైతులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ సూచించారు ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ దేవసహాయం, మన్ననూర్ ఐటీడీఏ పీవో రోహిత్ గోపిడి, డీటీడీవో ఫిరంగి, డీపీవో మోహన్‌రావు, జిల్లా ఉద్యానవన అధికారులు జగన్, లక్ష్మణ్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్తు

**రాష్ట్ర విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్య**



**కల్వకుర్తి, మే 16 (ప్రజా జ్యోతి):** ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని, ప్రతి ఉపాధ్యాయుడు వృత్యంతర శిక్షణలో అందిస్తున్న విషయాలను ఆకలింపు చేసుకొని తరగతి గదిలో విద్యార్థులకు అర్థమయ్యేలా సులభతర బోధనా విధానాలు అమలు చేయాలని రాష్ట్ర పాఠశాల విద్యాశాఖ అదనపు సంచాలకులు లింగయ్య అన్నారు. సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో నాగర్ కర్నూలు జిల్లాలో కొనసాగుతున్న కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాన్ని శుక్రవారం నాగర్ కర్నూల్ డిఈఓ రమేష్ కుమార్ తో కలిసి అడిషనల్ డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ లింగయ్య పరిశీలించారు. మండల ఎంఆర్పిలు, మండల స్థాయి ఉపాధ్యాయులనుద్దిశించి రాష్ట్ర విద్యాశాఖ అదనపు డైరెక్టర్ మాట్లాడుతూ.. ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలపై సాధారణ ఉపాధ్యాయులకు అవగాహన కల్పించాలన్నారు. విద్యార్థులకు అన్ని సౌలభ్యాలను అందించేందుకు నిబద్ధతతో పనిచేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు శాతాన్ని పెంచి, విద్యార్థులకు మెరుగైన సామర్థ్యాలను అందించి ప్రభుత్వ పాఠశాలలపై తల్లిదండ్రులకు నమ్మకం పెంచాలన్నారు. ఉపాధ్యాయులు తాము అనుకున్న లక్ష్యాలను చేరుకోవాలన్నా, ప్రభుత్వ పాఠశాలలను నిలబెట్టి విద్యను అందరికీ అందే విధంగా కృషి చేయాలన్న నాణ్యమైన విద్యను అందించడమే మార్గమని దీనికి వేరే ప్రత్యామ్నాయం లేదని తెలిపారు. నాణ్యమైన విద్యను అందించడంలో భాగంగా వృక్షంతర శిక్షణా కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని, వచ్చే విద్యా సంవత్సరం నుంచి సాంకేతిక పరిజ్ఞానాన్ని తరగతి గదిలో వినియోగించడం, మౌలిక భాష, గణిత అభివృద్ధి కార్యక్రమాన్ని కృత్రిమ మేధ ఆధారంగా అభివృద్ధి పరచటం, పాఠశాల విద్యలో నూతనంగా ప్రవేశపెట్టబడుతున్న కృత్రిమ మేధ పాఠ్యాంశాలను పిల్లలకు అందించడం అనే మూడు నూతన విషయాలతో ఈ కార్యక్రమం రూపొందించబడిందని దీనిని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు అందరూ అందిపుచ్చుకొని ప్రభుత్వ పాఠశాల విద్యాభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు తదితరులు ఉన్నారు.

# అందాల భామల కాళ్లు కడిగించడం తెలంగాణకే అవమానం



చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) మే 16 : వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల బి.ఆర్.ఎస్ పార్టీ యువ నాయకులు విక్కి నాయక్ మాట్లాడుతూ. హైదరాబాద్: మిస్ వరల్డ్ పోటీదారులకు ఆలయంలో పాదాలు కడుక్కోవడానికి స్థానిక మహిళలు సహాయం చేస్తున్నట్లు చూపించే వీడియో తెలంగాణలో రాజకీయ వివాదానికి దారితీసింది. కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ "ఆత్మగౌరవం"తో రాజీ పడిందని మరియు స్థానిక మహిళల గౌరవాన్ని అవమానించారు. తెలంగాణలో వీరవనితలు పుట్టిన నెలపై తెలంగాణ ఆడబిడ్డలకు ఘోర అవమానం జరిగిందని చౌడాపూర్ బీఆర్ఎస్ పార్టీ యువ నాయకులు విక్కీ నాయక్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వారు విలేకరులతో మాట్లాడుతూ...అందాల పోటీలకు వచ్చిన యువతుల కాళ్ళను మహిళలతో రాష్ట్ర ప్రభుత్వం కడిగించడం సరికాదన్నారు. తెలంగాణ ఆడబిడ్డల ఆత్మ అభిమానాన్ని అందాల పోటీకి వచ్చిన సుందరిమణుల పాదాల దగ్గర పెట్టేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడాన్ని వారు తీవ్రంగా ఖండించారు. విదేశీ అందగత్తెలకు తమ కాలు కడిగి రుమాలతో తుడిపించడం దేనికి సంకేతమని ప్రశ్నించారు. ఈ చర్య మహిళలకే కాదు తెలంగాణ సమాజానికి జరిగిన అవమానమని అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలతో మిస్ వరల్డ్ పోటీదారుల కాలు కడిగించడం, తుడిపించడం అత్యంత దుర్మార్గమైన చర్య అని, తెలంగాణ గర్వించే సమ్మక్క, సారక్క పుట్టిన ప్రాంతంలో ఇలాంటి అవమానం జరగడం బాధాకరమన్నారు. యావత్ మహిళా లోకానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో తెలంగాణ వనితల సత్తా చూపిస్తామని హెచ్చరించారు. మన సాంప్రదాయం చూపించాలంటే కాళ్లు కడిగి తుడిచడం ఏంటి ఇదేం మర్యాద అని ప్రశ్నించారు. అందాల పోటీలలో నిర్వహణలో కాంగ్రెస్ ప్రభుత్వం సోయ లేకుండా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. సాంప్రదాయం పేరు మీద గిరిజనులతో, దళితులతో అందగత్తుల కాళ్లు కడిగిస్తారా. సిగ్గు మాలిన పని అని గిరిజనుల, దళితుల ఆత్మ గౌరవాన్ని రేవంత్ రెడ్డి సర్కార్ అవమానించారని విమర్శించారు.



## కొట్టుకున్న కేసులో 17 మంది బైండోవర్

చేర్యాల ,మే16 (ప్రజాజ్యోతి): చేర్యాల చెరువు కట్టపై కొట్టుకున్న కేసులో ఇరు వర్గాలపై రెండు కేసులు నమోదు చేశారు చేర్యాల ఎస్ఐ నిరేష్ . ఎస్సై నిరేష్ మాట్లాడుతూ కేసు పరిశోధనలో భాగంగా కేసు నమోదైన 17 మందిని ఈరోజు పోలీస్ స్టేషన్ కు పిలిపించి పెద్దల సమక్షంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని కౌన్సిలింగ్ నిర్వహించనన్నారు. శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే ఎంతటి వారినైనా వదిలిపెట్టమని హెచ్చరించారు. ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు వచ్చి దరఖాస్తు ఇస్తే ఈరు వర్గాలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహిస్తామని తెలిపారు. ఎవరు కూడా చట్టాన్ని చేతిలోకి తీసుకోవద్దని హెచ్చరించారు. కౌన్సిలింగ్ పూర్తయిన తర్వాత 17 మందిని సత్ప్రవర్తన గురించి బైండోవర్ చేయడం జరిగిందని తెలిపారు.

## చెక్ పోస్టును తనిఖీ చేసిన చేర్యాల సీఐ శ్రీ ను

చేర్యాల మే16,(ప్రజాజ్యోతి): చేర్యాల సర్కిల్ పరిధిలోని గుర్జకుంట వాగు సమీపంలో ఏర్పాటుచేసిన చెక్ పోస్టును తనిఖీచేశారు చేర్యాల సీఐ శ్రీను. ఈ సందర్భంగా విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి 24%ఠ%7 అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాత్రి సమయంలో తప్పకుండా టార్చ్ లైట్ ఉపయోగించాలని తెలిపారు. అనుమానం ఉన్న ప్రతి వాహనాన్ని తనిఖీ చేయాలని సూచించారు. పశువుల అక్రమ రవాణా జరగకుండా చూడాలన్నారు. ఒకవేళ ఎవరైనా పశువులు రవాణా చేస్తూ ఉంటే వెటర్నరీ డాక్టర్లు సంబంధించిన ఫిట్నెస్ సర్టిఫికెట్ తదితర డాక్యుమెంట్స్ ను తనిఖీ చేయాలని సూచించారు అవి లేని పక్షంలో సంబంధిత పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులో 61 ఫిర్యాదులు.

ధారూర్ మే 16 (ప్రజా జ్యోతి) : మండల పరిధిలోని నాగారం రాజాపూర్,కొండాపూర్ కుర్దు గ్రామాలలో శుక్రవారం నాడు నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో మొత్తం 61 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ సాజిదాబేగం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, శనివారం మండల పరిధిలోని తరిగొ పుల,మైలారం,నాగ్సాసన్ పల్లి గ్రామాలలో భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నామని ఆయా గ్రామాల ప్రజలు భూములకు సంబంధించిన సమస్యలు ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

## కల్తీ నూనె, కల్తీ అల్లం పట్టివేత :

కొడంగల్, మే 16 ప్రజా జ్యోతి న్యూస్ : భారీగా కల్తీ నూనె, కల్తీ అల్లంతో వెళ్తున్న బొలేరో వాహనం ను కొడంగల్ పోలీసులు పోలీసు స్టేషన్ కి తీసుకెళ్ళారు. ఈనెల 14న హైదరాబాద్ లోని కాటేదాన్ నుంచి కల్తీ నూనె-కల్తీ అల్లం లోడ్ చేసుకుని బయలదేరిన బొలేరో వాహనం కొడంగల్ మీదుగా కర్ణాటక వైపు వెళ్తున్న క్రమంలో పోలీసులు తనిఖీ చేయగా, కల్తీ వస్తువుల సరఫరా ఉందని గమనించినట్లు పేర్కొన్నారు. 1600 కిలోల అల్లంపేస్ట్ ప్యాక్ చేసిన ప్లాస్టిక్ డబ్బాలు,1500 లీటర్ల నూనె బాటిల్స్ వాహనంలో ఉన్నట్లు పేర్కొన్నారు. కల్తీ పదార్థాల అక్రమ రవాణా కు పాల్పడిన హైమద్, షాబాద్ లపై కేసునమోదు చేసినట్లు పరిగి డిఎస్పీ ఎన్.శ్రీనివాస్, కొడంగల్ సిఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై జివి.సత్యనారాయణ లు తెలిపారు.

## నకిలీ పత్తి విత్తనాలను పట్టుకున్న పోలీసులు

కొడంగల్ మే 16 ప్రజా జ్యోతి న్యూస్ : కోడంగల్ మండలం అంగడి రైచూరు గ్రామంలో పెద్ద మల్లప్ప ఇంట్లో 20 క్వింటాళ్ల పత్తి విత్తనాలు స్వాధీనం చేసుకున్నట్లు డిఎస్పి శ్రీనివాస్ తెలిపారు, కోడంగల్ పోలీస్ స్టేషన్ ఆవరణలో డీఎస్పీ. శ్రీనివాస్, సీఐ శ్రీధర్ రెడ్డి, ఎస్సై జివి. సత్యనారాయణలతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు, అంగడి రైచూర్ గ్రామంలో మల్లారి పెద్ద మల్లప్ప ఇంట్లో 20 క్వింటాళ్ల నకిలీ పత్తి విత్తనాలు శుక్రవారం దొరకగా మల్లప్పను విచారించగా నకిలీ పత్తి విత్తనాలు కర్ణాటక రాష్ట్రం ముదేలికి చెందిన కొండప్ప నాయుడు ఇచ్చినట్లు తెలిపారన్నారు, కొండప నాయుడు మల్లప్పకు పరిచయం ఉండడంతో మీ ఇంట్లో పెట్టుకో కొత్తపల్లికి చెందిన వెంకటయ్య వచ్చి తీసుకువెళ్తాడని చెప్పడంతో అంగడి రైచురుకు చెందిన మల్లప్ప పెట్టుకున్నట్లు తెలిపారు, నకిలీ పత్తి విత్తనాలను వ్యవసాయ శాఖ ఏవో తులసి ఫిర్యాదు మేరకు కొండప్ప నాయుడు, వెంకటయ్య లపై కేసు నమోదు చేసి విత్తనాలను సీజ్ చేసినట్లు తెలిపారు.






## రైతుల నుండి దరఖాస్తులను స్వీకరించిన జిల్లా అదనపు కలెక్టర్,

ధారూర్ మే 16(ప్రజా జ్యోతి): రెవెన్యూ గ్రామసభల ద్వారా ఆర్జీలను స్వీకరించి నూతన చట్టం ప్రకారం భూ సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నట్లు అదనపు కలెక్టర్ లింగ్యానాయక్ అన్నారు. శుక్రవారం నాడు మండల పరిధిలోని నాగారం గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి రైతు సదస్సు లల్లో పాల్గొన్నారు...ఈ సందర్భంగా రైతుల నుండి స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. భూ సమస్యలనుపరిష్కరించేందుకు ప్రభుత్వం రెవెన్యూ సదస్సులను నిర్వహిస్తున్నట్లు,ప్రజలు ఈ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా భూభారతి చట్టం అమలులో భూ సమస్య పరిష్కారానికి రెవెన్యూ సదస్సు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సదస్సులో ఆర్డీవో వాసు చంద్ర,తహసిల్దార్ షాహిదా బేగం,త హసీల్దార్ శ్రీనివాస్, తహసీల్దార్ దీపక్, డిప్యూటీ తహసీల్దార్ విజయేందర్ రెవెన్యూ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.



## మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు

బషీరాబాద్(మే,16): ప్రజా జ్యోతి:మైనర్లకు వాహనాలు ఇవ్వద్దు నంబర్ ప్లేట్లు లేకుండా వాహనాలు నడిపిస్తే కఠినమైనచర్యలు తీసుకుంటామనిఎస్ఐ పిశంకర్ అన్నారు. శుక్రవారం రోజు మండల కేంద్రంలో వాహనాల తనిఖీల చేయడం జరిగింది. ఈ సందర్భంలో ఎస్ఐ మాట్లాడుతూ నంబర్ ప్లేట్లు లేని వాహనాల యజమానులపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని చిన్నపిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదవతాయని పేర్కొన్నారు. వాహనాలు నడిపే వారికి తప్పకుండా లైసెన్స్ మరియు ఆర్ సిబుక్ హెల్మెంట్ ఉండాలని సూచించారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలను పట్టుకొని వారికి కౌన్సిలింగ్ ఇచ్చి తగిన జరిమానా విధించి కోర్టులో హాజరు పరుస్తాం అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడిపితే వారిపై కఠినమైన చర్యలతో పాటు కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ అన్నారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ నర్సమ్మ. మమత మరియు పోలీసు సిబ్బంది వాహనదారులు తదితరులు పాల్గొన్నారు.